# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 10 అక్టోబర్ 2022


## దాల్మియా సిమెంట్‌కు సీఐఐ ద్వారా ప్రతిష్టాత్మక అవార్డులు

**జమ్మలమడుగు, అక్టోబరు 9, ప్రభాతవార్త:**



దాల్మియా సిమెంట్ భారత్‌కు చెందిన కడప తయారీ యూనిట్‌కు సీఐఐ ద్వారా పలు ప్రతిష్టాత్మక అవార్డులు వరించాయని సంస్థ ప్రతినిధి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ దాల్మియా సిమెంట్ సంస్థ దేశం పసిద్ధ పరిశ్రమ వ్యాపార సంఘం నుంచి బహుళ అవార్డులను అందుకుంది. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఏపీలోని కడప తయారీ విభాగం పెంపొందించడానికి దాని నిర్విరామ ప్రయత్నాలు ఫలించాయన్నారు. అత్యుత్తమ శక్తి సమర్థత విభాగం, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ పోటీలలో 1వ బహుమతి సాధించిందని అలాగే వరుసగా మూడు సత్కారాలను సృష్టిస్తూ డీసీబీఎల్ కడప యూనిట్‌కు 2022లో జరిగిన ఒక కార్యక్రమంలో సీఐఐ జాతీయ అవార్డు అత్యుత్తమ శక్తి సమర్థత విభాగంలో కంచె లోపల అనే విభాగంలో న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమం ద్వారా ప్రసిద్ధమైన నీతి సమర్థత విభాగం అవార్డు లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## వర్షాలతో ఇబ్బంది పడుతున్న రైతులు

**దువ్వూరు, అక్టోబరు 9, ప్రభాతవార్త:**

మండల పరిధిలో ప్రతి రోజూ వర్షాలు కురవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. 2 రోజుల క్రితం సుమారు 156 మి.మీ వర్షపాతం నమోదు కాగా ఆదివారం భారీ వర్షం కురవడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. ప్రస్తుతం రబీ సీజన్‌లో రైతులు పంట సాగు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రతి రోజూ వర్షం రావడంతో భూములు గడ్డి మొలిచి బీడుగా మారుతున్నాయని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం మొక్కజొన్న, జొన్న, మినుము, పెసర వంటి పంటలు సాగు చేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. అయితే ప్రతి రోజూ వర్షాలు రావడంతో పంటలు సాగు చేసేందుకు ముందుకు పోవడం లేదు. అలాగే వర్షాలు ఎక్కువ కావడంతో రైతులు సాగు చేసిన కేపీ ఉల్లి, మినుము, తదితర పంటలు నీటిలో మునిగి దెబ్బతింటున్నాయి. అక్కడక్కడ సాగు చేసిన పత్తి పంటకు తెగుళ్ల ఎక్కువ అవుతున్నట్లు రైతులు వాపోతున్నారు. ఏది ఏమైనా వర్షాలు నిత్యం రావడంతో రైతులు కష్టాల పాలువుతున్నట్లు చెప్పవచ్చు.

# వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం





**ఒంటిమిట్ట అక్టోబర్9 ప్రబాతవార్త:**

స్థానిక కోదండరామాలయంలోఆదివారం ఉదయ ం సీతారాముల కాల్యాణం ఆత్యంత వైభవంగా నిర్వహిం చా రు. ప్రతి నెల పౌర్ణమి రోజు ఆలయంలో సీతారాముల కల్యాణ ం నిర్వహిస్తారు. ఆందులో బాగంగా ఆదివారం ఉద య ం కల్యాణంను నిర్వహించారు. వేకువ జామునే మూల విరాట్‌లకు సుగంధ ద్రవ్యాలతో ఆభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఉత్స వ మూర్తులను ప్రత్యేకంగా ఆలంకరించి కల్యాణ వేదిక పై ఆశీనులను చేశారు. ఆలయ ఆర్చకులు శ్రావన్‌కుమార్,పవన్‌కుమార్, రఘులు వేద మంత్రోచ్చారణ మద్య కల్యాణతంతును ప్రారంభించారు. సరిగ్గా 10 గంటలకు ఉత్స వ మూర్తులపై జిలకరా బెల్లం ఆమర్చారు. తరువాత మాంగల్యాదారణ గావించారు. కల్యాణాన్ని విక్షించేదుకు పలుప్రాంతాలనుంచి భక్తులకు ఆదిక సంఖ్యలో విచ్చేశారు. ఈ కార్య క్రమంలో టిటిడి ఆదికారులు, భక్తులు పాల్గోన్నారు.

# సిఎం ఆదేశాలకే దిక్కులేదా?

**5జి టెక్నాలజిలో కూడ సంస్కరణల అమలు ఇంత దారుణమా?**

**అన్నమయ్య వరద బాధితుల పక్కా ఇళ్లకు 5 లక్షలు ఇచ్చేదెప్పుడు?**

**జిఓ జారి అయి 5 నెలలవుతున్నా అమలుకు నోచుకొనేదెప్పుడు?**

**ప్రభుత్వ విధానాల అమలులో ఇంత జాప్యమా?**

**అన్నమయ్య ప్రాజెక్టు వరదబాధిత గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలు బంద్**

**బాధితులకు నిధుల మంజూరు ఎప్పుడు?**



ప్రభుత్వం పాలనాపరంగా ఎన్నో సంస్కరణలు నూతనంగా ఆవిష్కరిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ విధానాల అమలు ఎంతో వేగంగా చేపట్టాలి. 5జి టెక్నాలజి కూడ రాబోతోంది. వేగవంతమైన పరిపాలనకు సంస్కరణలు, కొత్త సాంకేతిక పరిజ్ఞానం దోహదపడాలి. అయితే ఆచరణలో ఇవన్ని చెప్పుకొనేందుకు మాత్రమేనని, అమలుకు నోచుకోవడం సాధ్యం కాని పని అని చెప్పవచ్చు. సిఎం స్వయంగా ఆదేశించడంతో జారీ అయిన జిఓ అమలుకు 5 నెలలు దాటుతున్నా అమలుకు నోచుకోలేదంటే ప్రభుత్వ విధానాల అమలులో ఎంత జాప్యం జరుగుతుందో అన్న అంశంపై 'వార్త' అందిస్తున్న ప్రత్యేక కథనం.

రాజంపేట అర్బన్, అక్టోబరు 9 ప్రభాతవార్త

గత యేడాది నవంబరు 19న అన్నమయ్య ప్రాజెక్టుకు భారీగా వరదనీరు పోటెత్తడంతో ఎర్త్‌డ్యాం కొట్టుకుపోయి 448 ఇళ్లు నామరూపాలు లేకుండా పోయాయి. మండలంలోని పులపత్తూరు, తొగురుపేట, రామచంద్రాపురం గ్రామాల్లో వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం పక్కా ఇళ్లను మంజూరు చేసింది. పక్కా ఇళ్ల నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలం కొండ ప్రాంతం కావడంతో ప్రభుత్వం అందించే వ్యయం సరిపోదని, ప్రత్యేక కేసుగా పరిగణించి అధనపు వ్యయం మంజూరు చేయాలని జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాధ్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డిలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిసి వివరించారు. వరద బాధిత గ్రామాల బాధితులకు ఇళ్లు నిర్మించేందుకు ప్రత్యేకంగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సిఎం స్పందించి ఏప్రిల్‌లో ఒక్కో ఇంటికి 5 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరి అజయ్‌జైన్ జిఓఆర్‌టి మెంబరు-21 జారీ చేశారు. అయితే ఇళ్ల నిర్మాణం పనులు కూడ ప్రభుత్వమే చేస్తుందని ప్రకటించారు. అయితే హౌసింగ్ అధికారులు ఇళ్ల నిర్మాణం పనులు చేపట్టేందుకు సుముఖత వ్యక్తం చేయలేదు. దీంతో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఓ కాంట్రాక్టర్‌తో చర్చించి పనులు అప్పగించారు. ఆ కాంట్రాక్టర్ జులై నెలలో పులపతూరు దళితవాడల్లో 100 ఇళ్ల నిర్మాణం పనులను ప్రారంభించారు. సుమారు కోటి రూపాయలకు పైబడి ఖర్చు చేసి పునాదులు పూర్తి చేశారు. అయితే ఇప్పటివరకు ఒక్క పైసా కూడ నిధులు మంజూరు చేయకపోవడంతో ఆ కాంట్రాక్టర్ ఆగస్టులో పనులు నిలిపివేశారు. ఫలితంగా అన్ని గ్రామాల్లో పక్కా ఇళ్ల నిర్మాణం అటకెక్కింది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే, జడ్‌పి ఛైర్మన్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గతనెలలో సిఎం ఇడుపుల పాయకు వచ్చిన సందర్భంగా జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాధ్‌రెడ్డి జిఓ జారీ చేసినా ఇంతవరకు నిధులు మంజూరు చేయలేదని, పనులు నిలిచి పోయాయని సిఎం దృష్టికి తీసుకెళ్లిపోయారు. వెంటనే స్పందించిన సిఎం స్పెషల్ సెక్రటరి ధనుంజయ రెడ్డిని ఈ విషయంపై సత్వరం చర్యలు తీసుకొని నిధులు మంజూరయ్యేలా చూడాలని ఆదేశించారు. అయితే సిఎం ఆదేశించి నెల రోజులవుతున్నా ఇంత వరకు ఒక్కో ఇంటికి 5 లక్షల ప్రకారం నిధులు మంజూరు కాలేదు. దీంతో గ్రామాల్లో వరద బాధితులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని బిజెపి హైకోర్టులో దాఖలు చేసిన పిల్‌ను వాధిస్తున్న న్యాయవాది రాజగోపాల్‌కు వివరించారు. పులపత్తూరు ఒసి కాలనిలో నీళ్లు కూడా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడు తున్నారు. నెల రోజుల క్రితం ఆర్‌డిఓను కలిసి అందుబాటులో ఉన్న రెండు బోర్లలో నీరు రావడం లేదని ఫిర్యాదు చేశారు. ఆర్‌డిఓ కోదండరామిరెడ్డి అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా దృష్టికి తీసుకుపోయారు. తక్షణం స్పందించిన కలెక్టర్ చెయ్యేరు నదిలో ఫిల్టర్ పాయింట్లు వేసేందుకు 10 లక్షలు నిధులు మంజూరు చేశారు. అయితే ఇంకా ఫిల్టర్ పాయింట్‌లు వేయలేదని గ్రామస్థుల ద్వారా తెలిసింది. ఏది ఏమైనా సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించిన వరద బాధిత గ్రామాల్లో పక్కా ఇళ్ల నిర్మాణానికి ప్రత్యేకంగా అదనపు నిధులు మంజూరయ్యేందుకు 5 నెలలు కావస్తున్నా మంజూరు కాకపోవడం ప్రభుత్వ విధాన నిర్ణయాల అమలు ఎంత దారుణంగా ఉంటుందో స్పష్టంగా తెలుస్తోంది. 5జి టెక్నాలజి అందుబాటులోకి వచ్చినా ఒక జిఓకు ఫైనాన్స్ క్లియరెన్స్ లభించేందుకు 5 నెలలు గడిచినా అమలు జరగకపోవడం సంస్కరణలకు అర్థం లేకుండా పోతోంది. ప్రజల దృష్టిలో సిఎం ఆదేశాలకే దిక్కులేదంటే ఎవరికి చెప్పుకోవాలనే ప్రశ్న వ్యక్తమవుతోంది. నిధులు వచ్చేంతవరకు తామేమి చేయలేమని హౌసింగ్ అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం వరదబాధితులకు కుండబద్దలు కొట్టినట్లు చెబుతుంటే బాధితులు ఇక తమ వేదన ఎవరికి చెప్పాలి? సిఎంకే ఆదేశాలకే దిక్కు లేకపోతే వ్యవస్థ పనితీరు ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇకనైనా అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధితుల పక్కా ఇళ్లకు 5 లక్షలు ఒక్కో ఇంటికి మంజూరు చేసే కొత్త సాఫ్ట్‌వేర్ వ్యవస్థ ఆవిష్కృతమవుతుందో లేదో వేచి చూడాల్సిందే.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**కడప క్రైం, అక్టోబరు 9, ప్రభాతవార్త:**

వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అన్బురాజన్ మాట్లా డుతూ మహర్షి వాల్మీకి భారతీయ కవి, ఆది కవి, సంస్కృత కవిగా ప్రసిద్ధి చెందారన్నారు. మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే మధుర కావ్యం రామాయణాన్ని మహర్షి వాల్మీకి రచించారని ఆయన పేర్కొన్నారు. రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పెంపొందించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ రమణయ్య, ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ వాసుదేవన్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ వెంకట కుమార్, ఆర్‌ఐలు మహబూబ్ బాషా, జార్జ్, సోమశేఖర్ నాయక్, దిశ ఇన్‌స్పెక్టర్ వినయ్‌కుమార్‌రెడ్డి, పీసీఆర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఆర్ స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.



### వాల్మీకి అంశమే కవయిత్రి మొల్ల

**బద్వేలు, అక్టోబరు 09 ప్రభాతవార్త :** ఆది కవి వాల్మీకి మహర్షి అంశమే మహా కవయిత్రి మొల్ల అని ప్రముఖ సాహితీ వేత్త శ్రీరాఘవరాజు పట్టాభిరామరాజు అన్నారు. వాల్మీకి మొల్లమాంబ కారణ జన్ములని పేర్కొన్నారు. పట్టణంలోని మొల్ల సాహితీ పీఠం కార్యాలయంలో నిర్వహించిన వాల్మీకి సభలో రాఘవరాజు పట్టాభిరామరాజు ముఖ్య అతిధులుగా విచ్చేసి, వారు ప్రసంగిస్తూ వాల్మీకి మహర్షి 24 వేల స్లోకాలతో సంస్కృత రామాయణాన్ని రచించారన్నారు. సభ అధ్యక్షులు విద్వాన్ డా॥ గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ వాల్మీకి రామాయణాన్ని మొల్ల మాంబ అనేక చేర్పులు మార్పులు చేసి శ్వేచ్ఛానువాదం చేసిందని పేర్కొన్నారు. సాహితీ లోకంలో వందలాది రామాయణాలు ఉన్నా మొల్ల రామాయణానికి ఒక విశిష్టత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, స్వర్ణ లత, మోహన్ వర్మ, పార్వతి పాల్గొని ప్రశంసించారు.

## చెత్త సంపద తయారీ కేంద్రం ద్వారా ఆదాయం

### జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్‌రెడ్డి



**వల్లూరు, అక్టోబరు 9, ప్రభాతవార్త:**

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ద్వారా పంచాయతీలకు ఆదాయం వస్తుందని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వల్లూరు, టీజీపల్లి, అంబవరంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను డివిజనల్ పంచాయతీ అధికారి మస్తాన్ వలీతో కలిసి సంపద తయారు చేసే కేంద్రాన్ని పరిశీలించారు. వల్లూరులోని సంపద తయారీ కేంద్రంలోని ఎరువు తయారీ, వానపాముల పని తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న సంపద తయారీ కేంద్రాలు వినియోగంలోకి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవా లన్నారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి ప్రసాద్, పంచాయతీ కార్య దర్శులు బలరాం మూర్తి, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకోవాలి

### కలెక్టరేట్ పరిపాలనాధికారి బాలకృష్ణ



**రాయచోటి, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

వాల్మీకి మహర్షి భారత జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన గొప్ప మహనీయుడని, ఈయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టరేట్ పరిపాలనాధికారి బాలకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా కలెక్టరేట్ పరిపాలనాధికారి బాలకృష్ణ, వివిధ శాఖల అధికారులు కలెక్టరేట్‌లో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిపాలనాధికారి బాలకృష్ణ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి సంస్కృత సాహిత్యంలో పేరెన్నికగల గొప్ప కవి అని, వాల్మీకి మహర్షిని సంస్కృత భాషకు ఆదికవిగా గుర్తిస్తారన్నారుే. వాల్మీకి మహర్షి సంస్కృతంలో పద్యాలు రాసిన తొలి కవిగా గుర్తింపు పొందారన్నారు. అందుకే ఆయనను ఆదికవి అని ఆయన రాసిన రామాయణాన్ని ఆదికావ్యమని అంటారన్నారు. ఆది కవి మహర్షి వాల్మీకి భారత దేశానికే కాకుండా యావత్ ప్రపంచానికే ఆదర్శప్రాయు డని, సంస్కృతంలో 24 వేల పద్యాలను రాసిన తొలి కవి కూడా ఆ మహనీయులు లేనని అభివర్ణించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ అధికారి సందప్ప, జిల్లా పరి శ్రమలశాఖ అధికారి నాగరాజ, పశుసంవర్ధక శాఖ జెడి గుణశేఖర్ పిళ్లై, నీటి పారుదల శాఖ ఎస్ ఈ కృష్ణమూర్తి, గ్రౌండ్ వాటర్ డిడి శివప్రసాద్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హాఫ్ సెంచరీకి చేరువలో టమోటా ధరలు



**మదనపల్లె, అక్టోబర్ 9 ప్రభాతవార్త**

టమెటాల ధరలు రానురాను బంగారం కానున్నాయి. స్థానిక టమోటా మార్కెట్‌యార్డులో ఆదివారం రికార్డుస్థాయి లో టమోటాల ధర కిలో రూ.50లకు చేరింది. ప్రస్తుతం టమెటాలు వస్తున్న రైతులు రారాజులని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. టమోటా తోటలు వేయడంలో పశ్చి మానకు పెట్టింది పేరు. ఏప్రాంతంలో కూడా పండించనం తగా మదనపల్లె గ్రామీణ ప్రాంతాల్లో ఈ పంటను రైతులు అధికంగాసాగుచేయడం జరుగుతుంది. అయితే భూగర్భ జలాలు పుష్కలంగా ఉండడంలో ప్రతిరైతు ఈ పంటపైనే మొగ్గుచూపుతున్నారు. కూరగాయల ధరలు సైతం ఆకా శాన్నంటుతున్నాయి. టమెటా దరలు పెరగడానికి ప్రధాన కారణం 100మంది రైతులకు 10గురికి మాత్రమే టమెటా తోటలు వేయడం జరిగింది. 30కిలోల టమోటా బాక్సు ధర మునుపు వెయ్యి రూపాయలు పలికిందంటే అబ్బో అనేవాళ్ళు గత రెండురోజులుగా 30కిలోల బాక్సు మొదటిరకం టమెటా ధర రూ.1400కి చేరడంతో పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు ఇక 15రోజుల్లో ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందటున్నారు. ధరలు బాగా పలుకుతుండడంతో రైతుల్లో ఆశాభావం అధికమై ఇటీవల నాటిన టమెటా తోటలు సరిగా పంట రాలేదని రైతులు అంటున్నారు. ధరలు లేనప్పుడు టమెటాలను పశువులకు వేయడం, రోడ్లపై పోసి రైతులు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించాలని నరసనలు వ్యక్తం చేయడం జరిగిన సంఘటలను ఉన్నాయి. పశ్చిమాన తీగటమోటాలు వేసి ఎక్కువగా పండించేవారు. అయితే గతంలో బోర్లు ఎండిపోవడంతో కొందరు రైతులు కర్నాటక రాష్ట్రానికి వెళ్ళి టమోటాతోటలు సాగుచేయడం జరిగింది. ఆదివారం మొదటి రకం టమెటా ధర రూ.1300నుండీ 1400, రెండవ రకం టమెటా ధర రూ.1150నుండీ1250, మూడవ రకం టమెటా దర రూ.1000నుండీ రూ.1150వరకూ ధరలు పలికాయి. స్థానిక మార్కెట్‌యార్డులో సుమారు 20మండీలకు పైగా వున్నా ఏ ఒక్క మండీకి కూడా రెండు వందలుబాక్సులు టమెటాకాయలు రాలేదని వ్యాపారులు అంటున్నారు. టమెటా ధరలు పెరగడంతో టమెటా తోటలకు రసాయనిక మందులు అధికంగా వినియెగిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. ఏది ఏమైనా టమోటా పండిస్తున్న రైతులకు కనకవర్షం కురుస్తొందటున్నారు.

# జగనన్న ఇళ్ల నిర్మాణంలో ఉరుకులు...పరుగులు

**రాయచోటి, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు అధికారులు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. ఇళ్లను పూర్తి చేయాలన్న ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ తో అధికార యంత్రాంగం ఉక్కిరిబిక్కిరి అవుతుంది. మరోవైపు క్షేత్రస్థాయిలో తమ టార్గెట్ ను పూర్తి చేసుకునేందుకు అధికారులు అడ్డదారులు తొక్కుతున్నారు. గృహ నిర్మాణం ప్రారంభించక పోతే ఇళ్ల పట్టాలు రద్దు చేస్తామంటూ లబ్ధిదారులు బెదిరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పలు ప్రాంతాలలో జగనన్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో పాటు అదనంగా రెండు లక్షల రూపాయల నుంచి మూడు లక్షలు వరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది. దీంతో నిర్మాణానికి లబ్ధిదారులు ఎనకడుగు వేస్తున్నారు. గృహ నిర్మాణాలపై అధికారులకు టెన్షన్ టెన్షన్ మొదలైంది. గృహ నిర్మాణ యాప్ తో రోజుల తరబడి కుస్తీ చేస్తున్నారు. పేదల సొంతింటి కల సహకారం చెయ్యాలని లక్ష్యంతో జగనన్న గృహ నిర్మాణ పథకానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది. అయినా ఇళ్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో జగనన్న ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఒత్తిడి పెంచడంతో ఒకవైపు క్షేత్రస్థాయి అధికారుల లో మరోవైపు లబ్ధిదారులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. జగనన్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న నివాసం ఉండలేని పరిస్థితి ఉందని జగనన్న ఇళ్ల లబ్ధిదారులు వాపోతున్నారు. నీళ్ల వసతి కల్పించి పేదలకు మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నారు. అన్నమయ్య జిల్లాలో 73069 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో 1569 ఇల్లు ఇంతవరకు ప్రారంభం కాలేదు. 21998 ఇల్లు బిబిఎల్ దశలో ఉన్నాయి. 21419 ఇల్లు పునాది దశలో ఉన్నాయి. 6382 ఇళ్ల నిర్మాణం ఆర్ ఎల్ దశలో ఉన్నాయి. అలాగే 6881 ఇల్లు ఆర్సి దశలో అధికారుల లెక్క ప్రకారం కొనసాగుతున్నాయి. డిసెంబర్ నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశం చేయాలని జిల్లా యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకుంది. జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాల పురోగతి అంతంత మాత్రమే ఉంది. వేసవికాలంలో కాస్తో కూస్తో పురోగతి కనిపించిన వర్షాకాలం వచ్చేసరికి పూర్తిగా పనులు సాగటం లేదు. జిల్లా యంత్రాంగంపై జగనన్న ఇళ్ల పురోగతికి ప్రభుత్వం టార్గెట్లను నిర్దేశిస్తుంది. క్షేత్రస్థాయి అధికారులపై ఇళ్ల నిర్మాణ విషయంలో ఒత్తిడి పెరిగింది. ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయకపోతే చర్యలు తీసుకుంటామని క్షేత్రస్థాయి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు జారీ చేస్తున్నారు. దీంతో ఇళ్ల నిర్మాణం ప్రారంభించక పోతే పట్టా రద్దు చేస్తామంటూ క్షేత్రస్థాయి అధికారులు లబ్ధిదారులను భయపెడుతున్నారు. గట్టిగా అడిగితే కండిషన్ అవసరాన్ని ప్రయోగిస్తున్నారు. మీకు ఇచ్చిన ఇంటి పట్టాలో 6 నెలల్లో ఇంటి నిర్మాణం ప్రారంభించకపోతే స్వాధీనం చేసుకోనే నిబంధన ఉందని చెప్తున్నారు. లే అవుట్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని నిబంధన అమలుచేయిని అధికారులపై ఎవరు చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు తిరిగి ప్రశ్నిస్తున్నారు చాలామంది లబ్ధిదారులు అప్పులు చేసి వాటిని తీర్చే స్తోమత లేక ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించలేక నానా అగచాట్లు పడుతున్నారు. ఇంటి నిర్మాణం ఖర్చు భరించలేక జగనన్న కాలనీలలో ఇంటిని నిర్మించాలంటే హీనపక్షంగా ఐదు లక్షలు వ్యయం అవుతుంది. కాంట్రాక్ట్ సంస్థల ద్వారా ప్రభుత్వం చేపట్టే పేదల ఇంటి నిర్మాణం సైతం నాలుగున్నర లక్షలు అవుతుంది. కరోనా సంక్షోభం అనంతరం పరిస్థితుల్లో పేదల ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగాలేదు. ఇలాంటి పరిస్థితుల్లో లబ్ధిదారుల మెడ మీద కత్తి పెట్టి ఇళ్ల నిర్మాణ పనులు చేయమని ఒత్తిడి చేస్తున్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణం కోసం రూపొందించిన నిర్మాణ యాప్ లో ఇంజనీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్లు, లబ్ధిదారుల స్టేజ్ అప్డేషన్ రోజు చేయాలి. యాప్ అప్డేషన్లో ఎంపీడీవోల పూర్తి పర్యవేక్షణ ఉండాలి. క్షేత్ర స్థాయిలో పర్యటించాలి. డిఆర్డీఏ రుణాలు తీసుకునే వారి జాబితా యాప్ లో అప్డేట్ చేయాలి. ఏపిఎం లు రోజుకి 100 మంది లబ్ధిదారులు వివరాలను యాప్ లో అప్డేట్ చేయాలి. నిధుల కొరత లేదని బిల్లులు మంజూరు చేస్తామని అధికారులు చెబుతున్న లబ్ధిదారులు ముందుకు రాని పరిస్థితి. అధికారులు చొరవ తీసుకొని జగనన్న కాలనీలలో మౌలిక వసతులకు ప్రాధాన్య ఇవ్వాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## గ్రామాలలో పోలీసులు పల్లెనిద్ర



**పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 9ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ కె.కె. అన్బురాజన్ ఆదేశాల మేరకు కలసపాడు పోలీసుస్టేషన్ పరిధిలోని గ్రామాల్లో పోలీసు అధికారులు ఆదివారం పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. కలసపాడు పోలీసుస్టేషన్ పరిధిలోని చెన్నుపల్లె, గోపవరం గ్రామాల్లో పోరుమామిళ్ళ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబు ఆదేశాల మేరకు పోలీసులు కావాత్తు, పెట్రోలింగ్ చేశారు. కలసపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ నాగమురళీ, పోరుమామిళ్ళ సబ్ ఇన్‌స్పెక్టర్ హరిప్రసాద్ సర్కిల్‌కు సంబంధించిన పోలీసు సిబ్బంది రెండు గ్రామాల్లో పోలీసు కవాత్తు నిర్వహించి పెట్రోలింగ్ చేశారు. ఈ విషయంలో సబ్ ఇన్‌స్పెక్టర్ నాగమురళీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఏ విధమైన చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామీణ ప్రజలను హెచ్చరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**బద్వేలు అర్బన్, అక్టోబరు 09 ప్రభాతవార్త :**

వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, నౌషాద్ థియేటర్ యజమాని జిలాని బాష వివాహ కార్యక్రమం కడప నగరంలోని ఆర్‌ఎల్‌టి కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించారు. వివాహ వేడుకలో ఎమ్మెల్యే డా॥సుధ, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి వెంకట సాయికృష్ణ, సగర కార్పోరేషన్ ఛైర్మెన్ గానుగపెంట రమణయ్య, శీనయ్య నూతన వధూవరులను ఆశీర్వదించారు.


**చక చకా బిల్లులు** IIIలో

**శరవేగంగా పక్కాగృహాలు**

**బద్వేలు మార్కెట్ యార్డు చైర్మన్‌గా లక్ష్మీదేవి** IVలో

## శక్తి ఉన్నంత మేరకు అన్నదానం కొనసాగిస్తా

సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లారాజగోపాల్

ప్రొద్దుటూరు అక్టోర్ 9, ప్రభాతవార్త



అన్నం పరబ్రహ్మ స్వరూపం అని తన శక్తి ఉన్నంత మేరకు అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తానని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ వెల్లడించారు. ఆదివారం పౌర్ణమి సందర్భంగా స్థానిక టూ టౌన్ సమీపంలో పెద్దమ్మ చిన్నమ్మ తల్లి చెట్టు దగ్గర ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీమాంధ్ర బీసీ సంక్షేమం ఆధ్వర్యంలో ప్రతి నెల ఐదుసార్లు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు అందులో భాగంగా ఆదివారం పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రతి శనివారం మైదుకూరు రోడ్డులోని అన్వర్ వద్ద మరో శనివారం కొరపాడు రోడ్ లోని పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని, అలాగే రెండు వారాలు ఎవరైనా పేద మధ్యతరగతి కుటుంబీకులు వివాహ శుభకార్యం కొరకు 300 మంది కి ఉచితంగా భోజన వసతి కల్పిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ఎవరూ సద్వినియోగపర్చు కోలేదని తెలిపారు. తనకు శక్తి ఉన్నంత మేరకు నిత్యం అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో చల్లా రవి, రామయ్య గౌడ్, జూపూరు నటరాజ్, మూర బోయినరామయ్య, సీతంపల్లి రమణ, ఈశ్వర్‌రెడ్డి, జయచంద్ర, వెంకటేష్, నాగప్రసాద్, వెంకట సుబ్బయ్య, ఏసునాథ్ రెడ్డి, శెట్టి శివ పాల్గొన్నారు

## జగనన్న పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అక్టోబర్ 9, ప్రభాతవార్త



ప్రజా సమస్యలు పరిష్కరించటం కోసమే గడపగడప కార్యక్రమం నిర్వహించామని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు స్థానిక పదో వార్డులో కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గడపగడప మున ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన వార్డు ప్రజలతో మాట్లాడుతూ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకుంటూ జగనన్న ప్రవేశపెట్టిన పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రజలతో మాట్లాడుతూ వార్డులో గల అంగన్వాడి సెంటర్లను పరిశీ లించి పిల్లలకు గర్భవతులకు పాలు గుడ్లు పౌష్టికాహారాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు అనంతరం సచివాలయం విజిట్ చేశారు ప్రజలు ఎటువంటి సమస్యలున్న సచివాలయ సిబ్బందిని కోరగా మీరు వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో మున్సిపల్ మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి ,వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగశేషారెడ్డి, శ్రీకృష్ణాలయ కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్, తొగటవీర జిల్లా అధ్య క్షుడు బండారు సూర్యనారాయణ, ప్రొద్దుటూరు హౌసింగ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ ద్వార్ల భాస్కర్ రెడ్డి. బొందిలి కార్పొరేషన్ డైరెక్టర్ లు రసపుత్ర రజనీ, వైసీపీ కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి ,పిట్ట బాలాజీ, ఇర్ఫాన్ భాష, షేక్ కమల్ భాష, సత్యం, జిలాన్, ఉమామహేశ్వరి, ఉప్పర మురళీ, వైసీపీ పార్టీ మహిళ నాయకు రాల్లు, కో-ఆప్షన్ సభ్యులు వైసీపీ నాయకులు ఆచారి కాలనీ శివారెడ్డి, దేసు రామ్మోహన్‌రెడ్డి, కంభం పాములేటి, రాయపురెడ్డి, వార్డు వైఎస్ ఆర్సిపి నాయకులు, సచివాలయ సిబ్బంది వార్డ్‌వాలంటీర్లు వైసిపి నాయకులు, కార్యకర్తలు పదో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## 30న పరుగు పందెం పోటీలు

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 9, ప్రభాతవార్త



31 న జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్టోబర్ 30న ఆదివారం ఉదయం 7 గంటలకు ఐరన్ మ్యాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణంలో ఐక్యత దినోత్సవ పరుగు పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు రామనాథ్ రెడ్డి ఆదివారం ప్రెస్ క్లబ్ సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరుగు పోటీలను మూడు విభాగాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి విభాగంలో విద్యార్థినిలు, మహిళలకు 3 కిమీ,రెండవ విభాగంలో 16 లోపు బాలురకు 5 కిమీ,పురుషులకు 10 కిమీ పరుగు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో ఎవరైనా పాల్గొనవచ్చాన్నారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు నగదు పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనేందుకు తమ పేర్లు నమోదు చేసుకున్న తొలి 600 మందికి టీ షర్ట్స్, పరుగు పూర్తి చేసిన 600 మందికి పతకాలు (ప్రతి విభాగానికి 200 మంది చొప్పున) అందజేయనున్నట్లు తెలిపారు.

## మిలాద్-ఉన్-నబి సందర్భంగా ముస్లింల భారీ ర్యాలీ

ప్రొద్దుటూరు అక్టోబర్ 9, ప్రభాతవార్త



మిలాదున్ నబీ పర్వదిన సందర్భంగా నబి సలం సల్లల్లం జయంతి పురస్క రించుకొని ప్రొద్దుటూరు అంజుమన్ అహలే ఇస్లామ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలు ఒక సంతోషాలతో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో జీవితం కొనసాగించాలని భగవంతుని ప్రార్థించారు. ర్యాలీలో మున్సిపల్ వైస్ చైర్మన్ సిఎస్ ఖాజా మొహిదీన్ మైనార్టీ నాయకులు వీఎస్ ముక్తియార్ షేక్ నూరి వైయస్ మహమ్మద్ గౌస్ షేక్ మునీర్ కుతుబుద్దీన్ ఎస్ ఖాజావలి మత పెద్దలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## బాడ్మింటన్ విజేతలకు బహుమతి ప్రదానం

ప్రొద్దుటూరు అక్టోబర్ 9, ప్రభాతవార్త



పట్టణంలోని రాజీవ్ గాంధీ పార్క్‌లో ఈ నెల7వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరిగిన ఎకో పార్క్, బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో విజేతలకు 5000 రూపాయలు, ద్వితీయ స్థానంలో ఉన్నవారుకు 3000 రూపాయలు, తృతీయ స్థానంలో ఉన్నవారుకు 2000 రూపాయలు, నాలుగవ స్థానంలో ఉన్నవారికి 1000 రూపాయలు చొప్పున ప్రైజ్ మనీ ని ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా అందజేశారు. విజేతలకు మోమెంటోలను డాక్టర్ నాగార్జున, సర్పంచ్ రాజేష్ రెడ్డి, విష్ణుసాగర్ రెడ్డి అందజేశారు. ఈ టోర్నమెంట్ లో 27 జట్లు పాల్గొ నగా విజేతలుగా కొండయ్య, అనిల్, ఇద్దరు విజేతలుగా నిలిచారు. ఇటువంటి టోర్నమెంట్లు నిర్వహించ డానికి మా మద్దతు ఎప్పటికీ ఉంటుందని అతిథులుగా వచ్చిన వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా, డాక్టర్ నాగార్జున, సర్పంచ్ రాజేష్ రెడ్డి, విష్ణు సాగర్ రెడ్డి (సాగర్ హోటల్) వారు నిర్వాహకులకు తెలియజేశారు.

## ఘనంగా మిలానదీనబి

నందలూరు, అక్టోబరు 9 ప్రభాతవార్త



నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయితీలోని అరవపల్లె రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న హజరత్ ఖాదర్ వలి దర్గా మసీదులో ఆదివారం యావత్ మానవాళికి సన్మార్గాన్ని ప్రసాదించుటకు ఉద్భవించిన దైవ ప్రవక్త మహ్మద్‌రసూల్‌కు అలైహివా సల్లం తమరి జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నందలూరు ఎస్ఐ మైనుద్దీన్, రైల్వే ఎస్ఐ నాయక్, రైల్వే యూనియన్ నాయకులు విశ్వనాథ్, సంఘ నాయకులు మూర్తి, రవి, అమ్మవారిశాల ఉపాధ్యక్షుడు నరసింహశెట్టిలు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఉరుసు కమిటి అధ్యక్షుడు కమాల్‌బాషా, ఉపాధ్యక్షుడు షమివుల్లాఖాన్, ట్రెజరర్ సయ్యద్ అమీర్, జాయింట్ సెక్రటరి కరిముల్లా, మండల కోఆప్షన్ సభ్యులు కలీమ్, నవాబ్‌జాన్, న్యాయవాది షేక్‌మహ్మద్, ఎంపిటిసి సుభాన్, వైసిపి సీనియర్ నాయకులు హబీజ్, ఖాదర్‌వలి, మైనుద్దీన్, షాజహాన్, ఇక్బాల్, ఇలియాస్, సింధు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 9, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు శాఖ గ్రంథాలయం నందు ఆదివారం వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ పాఠకుల సమక్షంలో రచయిత గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి వాల్మీకి మహర్షి ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రథమ శ్రేణి గ్రంథాలయాధికారిని టి.తిరుపతమ్మ, వీరపునాయునిపల్లి గ్రంథాలయధికారి ప్రతాపుడు, చిల్డ్రన్స్ గ్రంథాలయధికారి ఇబ్రహీం, హెల్పర్ గంగాదేవి గ్రంథాలయ పాఠకులు హాజరయ్యారు.

## దేవాంగులను గుర్తించకపోతే మూల్యం చెల్లించక తప్పదు

ఏపీ దేవాంగ రాష్ట్ర సంక్షేమ సంఘం నాయకుల

ప్రొద్దుటూరు అక్టోబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్రంలో 18 లక్షలకు పైగా ఉన్న దేవాంగ కులస్థులను రాజకీయ పార్టీలు విస్మరిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని ఏపీ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘ ప్రతినిధులు హెచ్చరించారు. ఓట్లు కోసం ఉపయోగించుకున్నారని ఇకపై అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు కోసం రాష్ట్రంలో ఉన్న దేవాంగులు ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నారని, రానున్న ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు దేవాంగులకు సముచిత స్థానం కకల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివారంస్థానిక దేవాంగ కల్యాణ మండపంలో ఏపీ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం ద్వితీయ కార్యవర్గ ప్రమాణ స్వీకారం ప్రొద్దుటూరు దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉట్ట నాగశయణం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాగా నూతన కమిటీ రాష్ట్ర అధ్యక్షులుగా డికే నాగరాజు, అసోసియేట్ అధ్యక్షులుగా తూతిక శ్రీనివాస విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శిగా పుచ్చల రామకృష్ణ, కోశాధికారిగా ఉప్పు కనకరాజు అధికార ప్రతినిధిగా కేకే సంజీవరావు తో పాటు 50 మంది కార్యవర్గ సభ్యులు, 75 మంది కో-ఆప్షన్ సభ్యులు, అనుభంద సంఘాల సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆల్ ఇండియా దేవాంగ కోస్తా కోస్తీ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు అరుణ్ వారోడ్ (మహారాష్ట్ర), హిందుపురం మాజీ పార్లమెంట్ సభ్యులు నిమ్మల కృష్ణప్ప హాజరై పార్టీలకు అతీతంగా దేవాంగులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, డా సజ్జ హేమలత, దేవి ప్రకాష్, ఊటుకూరి సుబ్రహ్మణ్యం, నిమ్మల సదాశివ, రిటైర్డ్ ఐ ఎ ఎస్ చిరంజీవులు, కె ఎస్ వి కె, చోళ రాజేశ్వర్ రావు, నారాయణ రావు వాడ్, పండిట్ రావు, పృధ్వి రవి, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి నరసింహారావు తెలంగాణ, ఒడిశా, కర్ణాటక, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర నుండి దేవాంగ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘానికి పాటుపడతా : గునిశెట్టి రమేష్

రాజంపేట అర్బన్, అక్టోబరు 9 ప్రభాతవార్త



రైల్వేకోడూరు ఆర్యవైశ్య సమాజం నందు ఆర్యవైశ్య సంఘానికి నూతన పాలకమండలి అధ్యక్షులుగా గునిశెట్టి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరులోని ప్రతిఒక్క ఆర్యవైశ్యునికి అండగా ఉంటూ ఆర్యవైశ్య సమాజం కోసం నిత్యం అందుబాటులో ఉండి పనిచేస్తానని ఆయన అన్నారు. ముఖ్యంగా రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉండగా హాజరు కాలేదని అన్నారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరిగా చలపాటి హరినాథ్, కోశాధికారిగా కామిశెట్టి సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎపి మహాసభ కోశాధికారి మిట్ట కరుణాకర్, కాణిపాక బోర్డుమెంబరు మువ్వల నరసింహులు, కడప జిల్లా అధ్యక్షుడు జగదీష్, జిల్లా జనరల్ సెక్రటరి పరచూరి వెంకటేశ్వర్లు, పులివెందుల కన్యకాపరమేశ్వరిదేవస్థానం అధ్యక్షులు రవి హాజరయ్యారు. వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, రైల్వేకోడూరు ఉపసర్పంచ్ తోట శివసాయి గునిశెట్టి రమేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో నరసింహులు, మేడా వెంకటసుబ్బయ్య, సుందర్‌రాజా, రామచంద్రయ్యతో పాటు శరత్, కలపాటి శ్రీధర్ పాల్గొన్నారు.

## చంద్రబాబును సీఎం చేసే వరకు పోరాడతాం

- టీడీపీ బీసీ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వర యాదవ్

కడప వైద్య విభాగం, అక్టోబరు 9, ప్రభాతవార్త:



టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును సీఎం చేసే వరకు పోరాడతామని టీడీపీ బీసీ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వర యాదవ్ అన్నారు. టీడీపీ పార్ల మెంట్ బీసీ సాధికార సమితి కన్వీనర్‌గా నూతనంగా నియామకమైన చిట్టి బోయిన సుబ్బరాయుడు యాదవ్ సన్మాన సభ గాయత్రి టవర్స్‌లో జరిగింది. ఈ సందర్భంగా యాదవ్ మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, బీసీలు అందరినీ కలుపుకొని జాగ్రత్తలు పాటించి ముందుకు పోవాలన్నారు. అనంతరం సుబ్బరాయుడు యాదవ్‌ను రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వహణ కార్యదర్శి చింతంరెడ్డి వెంకట శివారెడ్డి, టీడీపీ నాయకులు, కులసంఘం నాయకులు, బీసీ సాధికార సమితి కన్వీనర్లు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కుల సంఘం నాయకులు, టీడీపీ నాయకులు గంగాధర్ యాదవ్, వెంకట సుబ్బయ్య యాదవ్, పార్వతి యాదవ్, శ్రీనివాసమూర్తి యాదవ్, రాజ శేఖర్‌రెడ్డి, యాదవ్ ఓబుళపతి యాదవ్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## నగరంలో పుత్తా జన్మదిన వేడుక

కడప వైద్య విభాగం, అక్టోబరు 8, ప్రభాతవార్త:



తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి జన్మదిన వేడుకలను టీడీపీ నగర అధ్యక్షుడు శివ కొండారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా తెదేపా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేకును కట్ చేసి నరసింహారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శివకొండారెడ్డి మాట్లాడుతూ అహర్నిశలు తెదేపా బలోపేతానికి కృషి చేస్తున్న పుత్తా ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జయకుమార్, సానపురెడ్డి రవిశంకర్‌రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ మాసాపేట శివ ప్రేమ్‌కుమార్, రాష్ట్ర బీసీ కార్యదర్శి శ్రీనివాసులు, నగర మహిళా అధ్యక్షులు ఎం.సునీత, ప్రధాన కార్యదర్శి పార్వతి, ప్రణవతి, నగర బీసీ సెల్ అధ్యక్షులు మల్లికార్జున, నగర టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు అనిల్, ఎస్సీ సెల్ అధ్య క్షులు ఓబులేసు, జనార్ధన్‌రెడ్డి, కిరణ్‌కుమార్, రాఘవ, జయ శేఖర్ రాయుడు, నవీన్, విశ్వనాథ్, రెడ్డయ్య, గంగాధర్‌యాదవ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## బార్మీ అన్నదానం పుణ్య కార్యం : సలావుద్దీన్

కడప ఏడురోడ్లు, అక్టోబరు 9, ప్రభాతవార్త:



నగరంలోని చిలకలబావి వీధిలో వెలసిన హజరత్ మగ్రిబ్‌షా దర్గా ఆవరణలో ఆదివారం పవిత్రమైన మిలాదున్నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని ఘనంగా బార్మీ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త జన్మదిన మాసోత్సవాలను పురస్కరించుకొని బార్మీ అన్నదానం చేయడం ఎంతో పుణ్య కార్యమన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు కరీముల్లా, మిత్ర బృందం పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్తును ఇవ్వాలి

కడప వైద్య విభాగం, అక్టోబరు 8, ప్రభాతవార్త:




దళిత గిరిజనులను అన్ని ప్రాంతాలకు విస్తరింపజేసి అభివృద్ధికి తోడ్పడాల్సిన పాలకులు వారిని దళిత గిరిజన ప్రాంతానికే పరిమితం చేయడం వారిని మరింత వెనక్కి నెట్టడమే అని దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు మడగలం ప్రసాద్ పేర్కొన్నారు. డీజీహెచ్‌పీఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులను అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్తు విషయంలో వారిని విస్మరించిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత కుటుంబాలకు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని పొట్ట చేత పట్టుకొని కూలి పనుల కోసం ఉన్న ఊరును, ప్రాంతాన్ని వదిలి నగర శివారు ప్రాంతాల్లో, మురికి వాడల్లో నివసిస్తున్న దళిత గిరిజనులకు ప్రాంతాలను బట్టి కాకుండా ఆయా కులాన్ని బట్టి కుల ధ్రువీకరణ పత్రం ఆధారంగా దళిత గిరిజనులకు ఉచిత విద్యుత్తును అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## చంద్రబాబును సీఎం చేసే వరకు పోరాడతాం

- టీడీపీ బీసీ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వర యాదవ్

కడప వైద్య విభాగం, అక్టోబరు 9, ప్రభాతవార్త:



టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును సీఎం చేసే వరకు పోరాడతామని టీడీపీ బీసీ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వర యాదవ్ అన్నారు. టీడీపీ పార్లమెంట్ బీసీ సాధికార సమితి కన్వీనర్‌గా నూతనంగా నియామకమైన చిట్టిబోయిన సుబ్బరాయుడు యాదవ్ సన్మాన సభ శనివారం గాయత్రి టవర్స్‌లో జరిగింది. ఈ సందర్భంగా యాదవ్ మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, బీసీలు అందరినీ కలుపుకొని జాగ్రత్తలు పాటించి ముందుకు పోవాలన్నారు. అనంతరం సుబ్బరాయుడు యాదవ్‌ను రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వహణ కార్యదర్శి చింతంరెడ్డి వెంకట శివారెడ్డి, టీడీపీ నాయకులు, కుల సంఘం నాయకులు, బీసీ సాధికార సమితి కన్వీనర్లు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు యాదవ్ జాతితీయ నాయకులు లోకేష్ బాబు, టీడీపీ పోలిట్ బ్యూరో శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర జిల్లా నాయకులు లింగారెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, యాదవ కుల సంఘం నాయకులకు ఆయన దన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కుల సంఘం నాయకులు, టీడీపీ నాయకులు గంగాధర్ యాదవ్, వెంకట సుబ్బయ్య యాదవ్, పార్వతి యాదవ్, శ్రీనివాసమూర్తి యాదవ్, రాజశేఖర్‌రెడ్డి, యాదవ్ ఓబుళపతి యాదవ్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## పేర్లు మార్చే సంస్కృతిని వీడాలి

- టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు జిలానీ బాషా

కడప ఏడురోడ్లు, అక్టోబరు 9, ప్రభాతవార్త:



రాష్ట్రంలో సంస్థలకున్న పాత పేర్లను మార్చి కొత్త పేర్లను పెడితే అభివృద్ధి జరిగిందనే తప్పుడు ప్రచారాన్ని నమ్మే స్థితిలో ప్రజలు లేరని పేర్లు మార్చే సంస్కృతిని వీడాలని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు జిలానీ బాషా ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం తన కార్యా లయంలో ప్రభాతవార్తతో మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభమై 4 నెలలు అవుతున్నా పాఠ్య పుస్తకాలు ఇంకా అందని పరిస్థితి నెలకొందని త్రైమా సిక పరీక్షలు వాయిదా వేసుకున్న దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాలకు నిబం ధనల వలన సంక్షేమ పథకాలు అందని దుస్థితి ఏర్పడిందన్నారు. ఉదాహరణకు కల్యాణమస్తు, షాదీ తోఫా పథకాలకు వధూవరులు 10వ తరగతి పాసైనట్లు విద్యార్హత నిబంధన పెట్టారు. ఏ ఒక్కరికి విద్యార్హత లేకుంటే పథకానికి అనర్హు లవుతారు. తీరు మార్చుకోక ఇదే పద్ధతిలో పాలనలో సాగితే ప్రజలు రాబోయే రోజుల్లో తప్పక బుద్ధి చెబుతారన్నారు. ఒక్కసారి అవకాశం అడిగినందుకు ప్రజలు అందలమెక్కిస్తే ప్రజలను అవస్థల పాలు చేస్తారా అని మండిపడ్డారు. ఇక వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని చెప్పారు.

## మిలాదున్నబీ భారీ ర్యాలీ..

కడప ఏడురోడ్లు, అక్టోబరు 9, ప్రభాతవార్త:



మహాప్రవక్త మహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదిన వేడుకలలో భాగంగా ఆదివారం నగరంలో ఘనంగా మిలాదున్నబీ భారీ ర్యాలీని ఏపీ మర్కజ్ ఏ మిల్లత్ మిలాద్ ఉన్ నబీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలీ నగరంలోని అల్మాస్‌పేట, చిలకలబావి, రెండో గాంధీ బొమ్మ, వన్‌టౌన్ సర్కిల్ వద్ద ఉన్న గుంతబజార్ మసీదు వరకు నిర్వహించారు. అనంతరం మసీదులో నాతీయ మేహఫిల్ ప్రవక్త కీర్తనల కార్యక్రమం జరిగిందని, తదనంతరం ఖాన్ క రిస్తా వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మత గురువులు మహ్మద్ అలీ బాగ్దాది, వలీవుల్లా హుసేని, పురప్రముఖులు హరూన్, ఎస్.బి.అహ్మద్ బాషా, నజీర్ అహ్మద్, సుభాన్ డా.సుహైల్, సయ్యద్ సలావుద్దీన్, షేక్ నయీం మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమీన్ ఆసుపత్రి అధినేత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ అవినాష్‌రెడ్డి పాల్గొని అన్నం వడ్డించారు.

## చెత్త ఎత్తకపోతే పన్ను ఎందుకు? : సిపిఎం

కడప ఏడురోడ్లు, అక్టోబరు 9, ప్రభాతవార్త:



నగరంలో అధికార యంత్రాంగం చెత్తను సక్రమంగా ఎత్తడం లేదని సీపీఎం కడప నగర కార్యదర్శి ఎ.రామమోహన్ విమర్శించారు. ఆదివారం స్థానిక నాగరాజుపేటలో ఉన్న శ్రీహరి రావు వీధిలో పేరుకుపోయిన చెత్త ప్రాంతాన్ని సీపీఎం ప్రతినిధి బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ కడప నగరంలో కొన్ని ప్రాంతాల్లో చెత్తను 5 రోజుల నుంచి 10 రోజుల వరకు ఎత్తకుండా వదిలేస్తున్నారని ఆయన తెలిపారు. కడప నగరపాలక యంత్రాంగం తక్షణం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చెత్తను సక్రమంగా ఎత్తకపోతే పన్ను ఎందుకు కట్టాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తక్షణమే కడప నగరంలో వసూలు చేస్తున్న చెత్త పన్నును రద్దు చేయాలని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దస్తగిరిరెడ్డి, పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి.చంద్రారెడ్డి, నగర కమిటీ సభ్యులు గడ్డం శీను, సురేష్ నాయక్, సురేంద్ర, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రక్తదానం పుణ్య కార్యం

కడపఏడురోడ్లు, అక్టోబరు9, ప్రభాతవార్త:



ప్రవక్త మహమ్మద్ స.అ.స జన్మదినాన ఖదీర్ గ్లాస్ వర్క్స్ వారి ఆధ్వర్యం లో అసద్ మిత్ర బృందం రక్తదాన కార్యక్రమం నిర్వహించడం పుణ్యకార్యమని ఎస్.బి. అహ్మద్ బాషా, డా.సుహైల్, ఉమేర్, ఎన్ఆర్ఐ ఇలియాస్ అన్నారు. స్థానిక బురాన్సుద్దీన్ వీధిలో ఆదివారం మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో భాగంగా ఖదీర్ గ్లాస్ వర్క్స్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలు అసద్ జాఫర్, ఖాదర్, అఫ్జల్, హయత్, షబ్బీర్,షబ్బర్, ఖదీర్, మహమ్మద్ మౌలాలి పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ అన్సర్, సయ్యద్ మహ్మద్‌గౌస్ (బాబు), గయాస్, కార్పొరేటర్ షఫీ పాల్గొన్నారు.

### మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో రక్తదాన కార్యక్రమం

స్థానిక సయ్యద్ సాహెబ్ మసీదు ఆవరణలో ఆదివారం మిలాద్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రవక్త కీర్తనలను (నాతీయ కలాం) భక్తులు ఆలపించారు. అనంతరం అధిక సంఖ్యలో ముస్లిం యువత రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మత గురువులు, ముస్లిం ప్రజలు పాల్గొన్నారు.

## చేగువేరా నేటి యువతకు ఆదర్శం

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 9, ప్రభాతవార్త:

ప్రపంచ విప్లవకారుడు చేగువేరా 55వ వర్ధంతి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యం లో చేగువేరా వర్ధంతి ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు మాట్లాడుతూ చేగువేరా విద్యార్థి దశ నుంచి విప్లవ భావాలకు ఆకర్షితుడై ప్రపంచ విప్లవకారులలో ప్రముఖుడిగా నిలిచాడని తెలిపారు. రాయలసీమ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కడప నగరంలో ప్రభుత్వ బీసీ వసతి గృహంలో చేగువేరా 55వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ చేగువేరాను నేటి యువత ఆదర్శంగా తీసుకొని బీజేపీ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న మత రాజకీయాలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశంలో పెరుగు తున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని తెలిపారు.

## ఆపస్‌కు జేఎస్‌సీలో శాశ్వత సభ్యత్వం..

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 9, ప్రభాతవార్త:

ఏపీ ఉపాధ్యాయ సంఘం 1982లో స్థాపించబడి 2004లో ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన నాలుగు దశాబ్దాల తరువాత ఏపీ ఉపాధ్యాయ సంఘానికి (ఏపీయూఎస్) జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం ఇవ్వడం పట్ల సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షులు వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ ఏపీ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం పోరాడ డానికి ఈ శాశ్వత సభ్యత్వం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా మీడియా ఇన్‌ఛార్జి బాలకృష్ణుడు, కడప డివిజన్ కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి, ఆపస్ నాయకులు శ్రీపతి కుమార్‌రెడ్డి, నాగరాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ బోనాల జాతర

కడప ఏడురోడ్లు, అక్టోబరు 9, ప్రభాతవార్త:



నగరంలోని మాసాపేట, గాజుల వీధుల్లో ఉండే గంగమ్మ బోనాలను కుల మతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో ప్రతి ఏడాది అందరూ కలిసి కట్టుగా గంగమ్మకు బోనాలు, టెంకాయ, పూలు సమర్పించిన అనంతరం తెదేపా నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్ మాట్లాడుతూ భక్తులు ఎంతో శ్రద్ధతో ఆ గంగమ్మను చల్లని దీవెనలు అందించాలని తెలుగు రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ తల్లి చల్లని దీవెనలు ప్రతి ఒక్కరిపైన ఉండాలని బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వెన్నం జనార్ధనరావు, మాలే నరసయ్య, ఉదయగిరి, రాము, స్వర్ణ, లక్ష్మీనారాయణ, పాలెం రవికుమార్, పల్లా శ్రీనివాసులు, స్వర్ణ, నాగ సుబ్బయ్య, పి.ప్రణవతి, కె.శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## మహమ్మద్ ప్రవక్త మార్గం మానవాళికి అనుసరణీయం

కడప కార్పొరేషన్, అక్టోబరు 9, ప్రభాతవార్త:




మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొని ఆదివారం నగరంలో అమి నా బ్లడ్ హెల్ప్‌లైన్ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా బుచ్చర్ ఆరీఫుల్లా మాట్లా డుతూ మహమ్మద్ ప్రవక్త నిర్దేశించిన మార్గం మానవాళికి అనుసరణీయమన్నారు. మత ద్వేషాలకు వ్యతిరేకం ఇస్లామిక్ అన్నారు. ప్రపంచం సుభిక్షంగా ఉండాలనేది ప్రవక్త నిర్దేశించిన మార్గమన్నారు. ప్రపంచ శాంతిని ఇస్లామిక్ కోరుకుంటుందన్నారు. కార్యక్రమంలో వికాస్ విద్యా సంస్థల అధినేత సుభాన్ బాషా, కడప అఫ్సర్, అక్బర్, గౌస్‌బాషా పాల్గొన్నారు.

## నయీం ఆధ్వర్యంలో అన్నదానం

కడప కార్పొరేషన్, అక్టోబరు 9, ప్రభాతవార్త:



ఆదివారం కడప నగరం అమీన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆవరణలో మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా నయీం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప ఎంపీ వైఎస్. అవినాష్‌రెడ్డి, వైసీపీ యువ నాయకులు అహ్మద్ బాషాలు హాజరై ప్రసంగించారు. ప్రపంచం సుభిక్షంగా ఉండాలని ప్రవక్త నిర్దేశించిన మార్గమన్నారు. మానవాళికి అనుసరనీయమైనది ప్రవక్త నిర్దే శించిన మార్గమన్నారు. కార్యక్రమంలో షఫీ, మల్లికార్జున, అజ్మతుల్లా, గౌస్‌బాషా (చాక్లెట్) నాయకులు రహీం, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## పార్లమెంటు స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ సభ్యులుగా ఆర్.కృష్ణయ్య

కడప వైద్య విభాగం, అక్టోబరు 9, ప్రభాతవార్త:

పార్లమెంటు స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ సభ్యులుగా నియమితులైన రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యను ఏపీ ఓబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, ఏపీ రాష్ట్ర ఓబీసీ సంఘం నేతలు శనివారం ఘనంగా సత్కరించారు. వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఓబీసీ సంక్షేమ సంఘం సంచార జాతుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు పసుపులేటి మనోజ్‌కుమార్, సంచార జాతుల రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ పాస్టర్స్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు

కడప వైద్య విభాగం, అక్టోబరు 9, ప్రభాతవార్త:



కడప నగరం 48వ డివిజన్, కృపా కాలనీలో ఉన్న న్యూనేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మల ఆధ్వర్యంలో చర్చిలో భక్తులంతా కలిసి ఆదివారం ప్రపంచ పాస్టర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ మహేష్ మాట్లాడుతూ దైవభక్తిలో సేవే లక్ష్యంగా పాస్టర్లు పలువురిని ఆధ్యాత్మికంగా క్రీస్తు మార్గంలో నడి పిస్తూ మన రాష్ట్ర, దేశ, ప్రపంచ ప్రజల క్షేమాభివృద్ధి కోసం నిత్యం దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. పాస్టర్ మహేష్, సిస్టర్ శాంతమ్మను గౌరవ పూర్వకంగా అభినందించారు. కార్యక్రమంలో విశ్వాసులు రవితేజ, శాంతి రాజు, అగస్టీన్, రోజా, లీలావతి పాల్గొన్నారు.

## 14 నుంచి సిపిఐ 24వ జాతీయ మహాసభలు

రామాపురం, అక్టోబర్ 9ప్రభాతవార్త:



ఈనెల 14 నుంచి 18వ తేదీ వరకు విజయవాడలో జరిగే సిపిఐ 24వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు. ఆదివారం సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు పోలూరు అశోక్ మర్రి సుమిత్ర తో కలిసి స్థానిక పాత రామాపురంలో పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో 1961-75లో ఉమ్మడి రాష్ట్రంలోని విజయ వాడ నగరంలో సిపిఐ జాతి మహాసభలు ఘనంగా జరిపిన చరిత్ర మనదన్నారు. ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన భవిష్యత్ పోరాటాలకు కలిసి వచ్చే లౌకిక తంత్ర శక్తులను కలుపుకొని దేశ రాజకీయలలో ప్రత్యామ్నాయ దిశగా రూపుదిద్దుకోబోతున్న ఈ జాతీయ మహాసభలలో లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు సుబ్బమ్మ, జయమ్మ, శారదా పాల్గొన్నారు.

## ఏపీఎస్ ఆర్టీసీ బోర్డు డైరెక్టరుగా రాజారెడ్డి

కడప వైద్య విభాగం, అక్టోబరు 9, ప్రభాతవార్త:



ఏపీఎస్ ఆర్టీసీ బోర్డు డైరెక్టరుగా ఎన్నికై కడప విచ్చేసిన ఎ.రాజా రెడ్డిని కలిసి ఎన్ఎంయూఏ రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షుడు పి.వి.శివారెడ్డి శుభా కాంక్షలు తెలిపారు. కడప డిపో కార్యదర్శి శ్రీను, కడప డిపో ప్రెసిడెంట్ టి.జయరాం, కడప డిపో సంయుక్త కార్యదర్శులు కేఆర్ చంద్ర, సీఎస్.రెడ్డి, వీఆర్.బాబు పాల్గొని ఘనంగా సన్మానించారు.

## మల్లయ్యకొండలో భక్తుల రద్దీ

**తంబళ్లపల్లె, అక్టోబరు 9, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్యకొండలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని దర్శించుకోవడానికి సోమవారం పెద్దఎత్తున భక్తులు హాజరవడంతో రద్దీ ఏర్పడింది. ఉదయం నుంచి కర్ణాటక నుంచి బెంగళూరు, చింతామణి, కోలారుతో పాటు సత్యసాయి జిల్లా, అనంతపురం జిల్లా నుంచి భక్తులు హాజరై దర్శనం చేసుకున్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఈశ్వరప్ప, సహాయ అర్చకులు మల్లికార్జున స్వాముల దూప దీప నైవేద్యాలతో పాటు పుష్పాభిషేకం, ఆకు పూజ, సహస్త్రనామార్చన, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గౌరమ్మగుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సంతానం లేని మహిళలు సంతానం కలిగితే అమ్మవారి పేరు పెట్టుకుంటామని ముడుపులు కట్టారు. అనంతరం వీరన్న గెవిలు, ఎలక తీర్థం, నిచ్చిన కొండ, భగీరథ కోన సందర్శించి మల్లయ్యకొండ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి కుటుంబం చేసిన సేవతో నేడు వృద్దులు సైతం స్వామిని దర్శించుకున్న భాగ్యం కలిగిందని ఆ కుటుంబానికి రుణపడి ఉంటామని చెప్పారు. భక్తులకు మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, ఆలయ అధికారి కొండకిట్ట, ఆలయ అభివృద్ధి కమిటీ మెంబర్లు సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్యేచే రైతులకు విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ

**– మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర**

**తంబళ్లపల్లె, అక్టోబరు 9, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లి విద్యుత్తు సబ్ స్టేషన్‌లో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మండలంలోని రైతులకు విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ చేస్తారని మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యలను గుర్తించి ఎమ్మెల్యే సుమారు 100 ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో సైతం విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు లేక రైతులు పడిన కష్టాలు చూసిన ఎమ్మెల్యే పార్టీలకతీతంగా అందరికీ అన్నం పెట్టే అన్నదాత కష్టం చూసి ట్రాన్స్‌ఎఫార్మర్ల మంజూరుకు కృషి చేసినట్లు చెప్పారు. తంబళ్లపల్లె మండలంతో పాటు అన్ని నియోజకవర్గంలోని మిగతా ఐదు మండలాల్లో సైతం ట్రాన్స్‌ఫార్మర్ కోరిన ప్రతి రైతుకు అందించిన ఘనత ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డికి దక్కిందన్నారు. నేడు రైతు సాధికారత కోసం రైతు భరోసా కేంద్రాల ద్వారా జగన్ ప్రభుత్వం రైతులకు ఇంటి వద్దకే ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందులు, వ్యవసాయ పరికరాలు అందిస్తే ఎమ్మెల్యే మరో ముందడుగు వేసి రైతుల సమస్యలను ప్రత్యక్షంగా చూసి పరిష్కారానికి కృషి చేస్తున్న ఆయన రైతు బాంధవుడిగా మిగిలారని కొనియాడారు. రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరుపై ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, మండల ఉపాధ్యక్షులు కోటిరెడ్డి, సర్పంచ్ విజయలక్ష్మి, ఆర్‌బీకే ఛైర్మన్ రెడ్డి మల్‌రెడ్డి, మండలంలోని ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు, వైకాపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఓటర్ల నమోదు కార్యక్రమం వేగవంతం

**– ఎన్నికల డీటీ హరి ప్రసాద్**

**తంబళ్లపల్లె, అక్టోబరు 9, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఓటరు నమోదు కార్యక్రమం వేగవంతం చేసినట్లు ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు హరిప్రసాద్ తెలిపారు. ఆదివారం ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ఆయన పలు మండలాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలంలో 36 పోలింగ్ స్టేషన్లలో 39,519 ఓటర్లు ఉండగా నెంబరు 6 బిలో 16832 నమోదు కాగా 14,538 పెండింగ్‌లో ఉండి 53.66% పీటీఎం మండలంలో 42 పోలింగ్ స్టేషన్లు ఉండగా 39,519 మంది ఓటర్లు నెంబరు 6 బిలో 20510 నమోదు కాగా 19009 పెండింగ్‌లో ఉండి 51.90%, పెద్దమండెంలో 31 పోలింగ్ స్టేషన్లలో 26,565 ఓటర్లకు 1642 నెంబరు 6బిలో నమోదు కాగా 10143 ఎపెండింగ్‌లో 61.82% పూర్తయినట్లు చెప్పారు. ఇంకా పలు మండలాల్లో పూర్తి కావాల్సి ఉందన్నారు. కొత్తగా ఓటర్ల నమోదుకు స్థానిక బీఎల్‌ఓల సహకారంతో కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## దిగుబడి తగ్గిన ఖరీఫ్ వేరుశనగ పంట

**తంబళ్లపల్లె, అక్టోబరు 9, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలో ఈ ఏడాది ఖరీఫ్ వేరుశనగ పంట ఆశాజనకంగా లేక దిగుబడి తగ్గిపోయింది. ఏడాదైనా వేరుశనగ పంటతో అప్పుల ఊబిలో నుంచి బయట పడతామనుకున్నా రైతన్నకు నిరాశే మిగిలింది. వేరుశనగ పంట ఎకరాకు రూ.15వేల వరకు ఖర్చు అవుతుండగా దిగుబడి మాత్రం ఎకరాకు 5, 6 బస్తాలకు మించి వచ్చే సూచనలు కాన రాలేదు. వేరుశనగ విత్తనాలు, దున్నకం, కలుపుతీత, నూర్పిడి ఇతర కూలీల ఖర్చుకు రైతుకు అపఉ్పలు చేసి పంటలు పెట్టారు. అయితే సకాలంలో వర్షాలు కురవకపోవడంతో ఆశించిన స్థాయిలో వేరుశనగ పంట చేతికందలేదు. నేడు వేరుశనగ చెట్లు పెరకక తప్పని పరిస్థితి. ఓ వైపు వర్షాలు రావడం ఎక్కడ కాయలు మొలకెత్తుతాయోనని భయం భయంగా అధిక ధర చెల్లించి కూలీలతో చెట్లు పీకిస్తున్నారు. ఏది ఏమైనా ఏడాది ఖరీఫ్ పంట ఆశించిన స్థాయిలో రాకపోవడంతో ప్రభుత్వం రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

## తెలుగుగంగ కాలువలో దూకి వ్యక్తి ఆత్మహత్య

**ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 9, ప్రభాతవార్త:**




తెలుగు గంగ ఎడమ కాలువలో దూకి కానాల నాగేంద్ర అనే వ్యక్తి దూకి కొట్టుకుపోయినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల వివరాల మేరకు ప్రొద్దుటూరు దగ్గర కల్లూరు గ్రామానికి చెందిన కానాల ప్రకాష్ కుమారుడు కానాల నాగేంద్ర కాలువలో దూకి కొట్టుకుపోయారన్నారు. ఇతను ఆత్మహత్యా యత్నానికి ముందు ఫోన్‌లో ఎవరితోనూ ఏడుస్తూ మాట్లాడాడని చనిపోవాలని ఉందని చెప్పినట్లు చెబుతున్నారు. కాలువ పక్కన బైకు ఉంచి తన సెల్‌ఫోను, ఆధార్ కార్డు ఉంచి దూకాడని చెబుతున్నారు. విషయం తెలుసుకున్న నాగేంద్ర బంధువులు గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. ఇతనికి కొత్తగా వివాహం అయినట్లు బంధువులు తెలిపారు.

## ప్రతి రైతు ఈకేవైసీ తప్పక చేయించుకోవాలి

**– రేపటితో ముగియనున్న గడువు**

**జమ్మలమడుగు, అక్టోబరు 9, ప్రభాతవార్త:**



ప్రతి రైతు ఈకేవైసీ తప్పక చేయించుకోవాలని ముద్దనూరు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 23 రెవెన్యూ గ్రామాల్లో సాగు చేసిన అన్ని పంటలను పంట నమోదు చేయడం జరిగిందని అయితే పంట నమోదు అయిన తరువాత ఈకేవైపీ కూడా చేయించుకోవాలన్నారు. ఈకేవైసీ చేయించుకోకపోతే రైతుకు ఏ పథకం వర్తించదన్నారు. ఇంకా చేయించుకోని రైతులు రేపటి లోగా చేయించుకోవాలన్నారు. ఈ నెల 16వ తేదీ నుంచి సామాజిక తనిఖీ కొరకు ఆయా రైతు భరోసా కేంద్రాల్లో పంట నమోదు రైతుల జాబితాను ప్రదర్శిస్తామని తెలిపారు. కావున రైతులు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని గ్రామంలో గ్రామ వాలంటీర్లను సంప్రదించి రైతు భరోసా కేంద్రాల్లో ఈకేవైసీ చేయించుకోవాలని కోరారు.

## వైభవంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

**బి.కొత్తకోట, అక్టోబర్ 9 ప్రభాతవార్త :**



బి.కొత్తకోట చౌక్ మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను మహమ్మదీ సోదరులు వైభవంగా జరుపుకున్నారు. ఉదయం మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా అహలే సున్నితుల్ జమాత్ జపనీ ఈద్ మిలాదు-ఉన్-నబీ పురస్కరించుకుని బి.కొత్తకోట పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌక్ మసీదులో మహమ్మద్ ప్రవక్త పేరుపై ప్రార్థనలు నిర్వహించి అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## వాల్మీకులను ఓటు బ్యాంకుగా చూడటం భావ్యమా

**– వాల్మీకి సంఘ నేత చావిడి కిట్టన్న**

**బి.కొత్తకోట, అక్టోబర్ 9 ప్రభాతవార్త :**



దశాబ్దాలుగా వాల్మీకులు అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడ్డారని, వారికి రిజర్వేషన్లు కల్పించాల్సి న, నేటి రాజకీయ నాయకులు కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడం ఎంతవరకు సమంజసమని తంబళ్లపల్లె నియోజకవర్గం వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి అధ్యక్షుడు చావిడి కిట్టన్న ధ్వజమెత్తారు. ఆదివారం వాల్మీకి జయంతిని పురస్కరించుకుని జ్యోతిచౌక్ నందు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకులను ఎన్నికల సమయంలో వాగ్ధానాలతో రిజర్వేషన్ల మత్తులో ముంచి ఎన్నికల తర్వాత మరచిపోతున్నారని వాపోయారు. ప్రభుత్వాలు వాల్మీకులను ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా కులాన్ని విభజించడం సరికాదన్నారు. వచ్చే ఎన్నికల్లో వాల్మీకులు ఐకమత్యంతో తమ సత్తా చాటి రాజకీయ నాయకులకు బుద్ధి చెప్పే కాలం ఆసన్నమైందన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లు కల్పించకపోతే ఉద్యమాలు ఊపందుకుంటాయని హెచ్చరించారు. అనంతరం జ్యోతిచౌక్ నుండి బి.కొత్తకోట పురవీధుల్లో వాల్మీకి యువకులచే బైక్ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో డాక్టర్ రెడ్డి, సూరి, చావిడి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాడున్‌నబీ ఉత్సవాలు

**పెద్దమండ్యం అక్టోబర్ 9 ప్రభాతవార్త**



పెద్దమండ్యంలో మహమ్మద్‌ప్రవక్త మముమ్మద్ ప్రవక్త రసూలల్లా సొల్లల్లాహు అలైహివస్సల్లం జన్మదినంరోజు మిలాడున్ నబీఉత్సవాలను ముస్లీంసోదరులు ఘనంగా నిర వ్రహించారు. 10రోజుల పాటు ఖురాన్-హదీస్‌గ్రంధాలను పఠించి వాటిఅర్థాలను ప్రజలకు వివరాంచారు. అనంతరం చదివింపులుగావించిప్రసాదా లనుపంచిపెట్టారు.ఆదివారం రోజున గ్రామంలోని అందరి భక్తులకు ఉచితభో జనాలను ఏర్పాటుచేశారు.అనంతరం రాత్రిగంధం మహోత్సవం నిర్వహించి మేళతాళాలతో గ్రామంలోని పురవీధుల గుండా తిరుగుతూ చదివింపులు గావిం చిముగింపుకార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలోనుత్తిబాషా, ఖాదర్, హాజరత్‌లు, ఈమాంలు, ముస్లీంసోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## దశాబ్దాల కల 'లింకు రోడ్డు' సాకారమవుతోంది

**తంబళ్లపల్లె, అక్టోబరు 9, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండల కేంద్రం నుంచి పంచాలమర్రి మీదుగా దేవర బురుజు లింకు రోడ్డు లేక స్థానిక ప్రజలు వంకలు, వాగులు దాటి తమ గ్రామాలకు దగ్గర దారిన కష్టపడి వెళ్లాల్సి వచ్చేది. ఈ సమస్యపై దశాబ్దాలుగా అప్పటి ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నా ప్రయోజనం శూన్యం. ఈ సమస్య ప్రస్తుత ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి గుర్తించి స్థానిక ప్రజలతో మాట్లాడి తంబళ్లపల్లె నుంచి లింకు రోడ్డు నిర్మిస్తే పలు గ్రామాల ప్రజలు సులభతరంగా తమ గ్రామాలకు వెళ్తారని గ్రహించి యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణానికి ఆదేశాలు ఇచ్చారు. ఆయన ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ శాఖాధికారులు శరవేగంగా పనులు ప్రారంభించి పూర్తవడానికి రేయింబవళ్లు కష్టపడుతున్నారు. ఈ లింకు రోడ్డు నిర్మాణంతో పంచాలమర్రి పంచాయతీలోని ప్రజలు తమ పొలాలతో పాటు కోసువారిపల్లె, బాల్‌రెడ్డిగారిపల్లె పంచాయతీ గ్రామాలకు సులువైన దారి ఏర్పడుతుంది. ఈ సమస్య పరిష్కారం అవుతుండడంతో పంచాలమర్రి, కోసువారిపల్లి, బాలిరెడ్డిగారిపల్లె ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కొందరు విపక్ష నాయకులు సైతం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలపడం విశేషం.

## ఆస్థి తగాదాలతో అన్నదమ్ముల ఘర్షణ

**పెద్దతిప్పసముద్రం, అక్టోబర్ 9 ప్రభాతవార్త:**



పిటిఎం మండలంలోని పట్టెంవాండ్లపల్లె గ్రామ పంచాయితీలో మొరుసుపల్లె గ్రామంలో ఆదివారం భూమి విషయమై అన్న తమ్ముళ్ళు ఘర్షణ పడ్డారు. బాధితుని కథనం మేరకు మాధవరెడ్డికు ముగ్గురు కుమారులు చిన్న రెడ్డప్పరెడ్డి, శివరాంరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వీరి తండ్రి మాదవరెడ్డి పేరున మూడు ఎకరాల భూమి ఉంది. అందులో రెండవ కుమారుడైన చిన్నరెడ్డెప్పరెడ్డి ఒక ఎకరం నా భాగానికి రావాల్సి ఉందని ట్రాక్టర్‌ను పొలం వద్దకు తీసుకెళ్లి దున్నబోయాడు. మరో ఇద్దరు కుమారులు శ్రీనివాసులురెడ్డి, చిన్నరెడ్డప్పరెడ్డిలు కలసి అభ్యంతరం చెప్పడంతో ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో చిన్నప్పరెడ్డెప్పరెడ్డి గాయపడడంతో స్థానికులు 108లో బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్సల కోసం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వాహనదారులకు ఇబ్బందులు కలిగించొద్దు

**పులివెందుల రూరల్, అక్టోబరు 09, ప్రభాతవార్త :**



వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించ వద్దని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి సూచించారు. వార్డు పర్యటనలో భాగంగా ఆదివారం నగరిగుట్టలో ఆయన పర్యటించారు. కొన్ని చోట్ల ఇళ్ల ముందు సిమెంటు రోడ్డుపై ఇష్టానుసారం ఎత్తు చేసుకున్న ఇంటి యజమానులను ఆయన మందలించారు. ఇలా చేయడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఎవరైనా మున్సిపాలిటీ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టినా, రోడ్డుపై ఎత్తు వేసినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## 14 మంది జూదరులు అరెస్ట్

**– రూ. 56,500 నగదు స్వాధీనం**

**చిన్నమండెం, అక్టోబర్ 9ప్రభాతవార్త:**



మండలంలోని రామాపురం గ్రామం దిగువ గొట్టివీడు పంచాయతీకి ఉత్తరం, దక్షిణం వైపు పబ్లిక్ స్థలంలో మంగతాయి ఆడుతున్న వారిపై ఎస్ఐ రామాంజనేయుడు, సిబ్బంది ఆదివారం కలిసి రైడ్ చేసి 14 మందిని అరెస్ట్ చేసి వారి దగ్గర నుండి 56,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రామాంజనేయుడు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి అరెస్టైన వారిని కోర్టుకు హాజరుపరుస్తామని తెలిపారు.

## సీనియర్ సిటిజన్ సమస్యలు పరిష్కరిస్తా

**మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి**

**మదనపల్లె, అక్టోబర్ 9 ప్రభాతవార్త :**




సీనియర్ సిటిజన్స్ సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానని మదనపల్లె మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక బెంగుళూరు రోడ్డులోని జీఆర్‌టి ఉన్నత పాఠశాలలో ఏపి సీనియర్ సిటిజన్స్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ వయోవృద్దుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ అంటే తనకు ఎంతో గౌరవమని తెలిపారు. అసోసియేషన్‌కార్యాలయం వద్దస్థలం కేటాయింపుకు రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు పేర్కొన్నారు. చట్టసభల్లో సీనియర్ సిటిజన్స్‌కు అవకాశం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో మదనపల్లె యూనిట్ అధ్యక్షులు ఎన్.మునిగోపాలక్రిష్ణ, కార్యదర్శి నాగరాజు, చిత్తూరుజిల్లా అధ్యక్షులు శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, ధనలక్ష్మి, ఉస్మాన్‌సాహెబ్, తిరుపతి రావు, శ్రీనివాసులు, శంకుతలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 9 ప్రభాతవార్త :**

కుటుంబ సమస్యలతో వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఆదివారం మదనపల్లె రూరల్ మండలంలో చోటు చేసుకొంది. బాధితుని కథనం మేరకు మదనపల్లెపట్టణ శివార్లలోని నిమ్మనపల్లె రోడ్డు బసినికొండకు చెందిన నరసింహులు కుమారుడు చంద్ర(32) పెయింటింగ్ పనులు చేసుకొంటూ జీవనం పొందేవాడు. శనివారం రాత్రి భార్యభర్తల మధ్య గొడవపడ్డారు. దీంతో మనస్థాపంకు గురై చంద్ర ఎలుకలు మందు సేవించి ఆత్మహతాయయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు బాధితున్ని జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్సలు పొందుతున్నాడు. రూరల్ పోలీసులు కేసు విచారిస్తున్నారు.

## మృద్దుడు మృతి

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 9 ప్రభాతవార్త :**



తీవ్ర అనారోగ్యంతో ఆసపత్రిలో చేరి వృద్దుడు పరిస్థితి విషమించడంతో ఆదివారం మృతి చెందాడు. అనంతపురం జిల్లా సోమందేపల్లెకు చెందిన వెంకటరమణ(70) గత కొంతకాలంగా పట్టణంలో భిక్షాటనచేస్తూ జీవనం చేసేవాడు. రెండు రోజుల క్రితం అనారోగ్యంతో జిల్లా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ ఆదివారం మృతి చెందాడు. వెంకటరమణకు సంబంధించిన కుటుంబ సభ్యులు ఎవరైనా వచ్చి ఆసుపత్రిలో ఉన్న మృతదేహాన్ని తీసుకెళ్ళవచ్చునని తెలిపారు. లేనిపక్షంలో ఖననం కోసం మున్సిపాలిటికి అప్పగించాల్సి వస్తుందని తెలిపారు.

## యల్లమ్మ అమ్మవారికి అభిషేకాలు

**కలికిరి, అక్టోబర్ 9 ప్రభాతవార్త :**



కలికిరి గ్రామ దేవతగా వెలిసిన శ్రీ ఎల్లమ్మ అమ్మవారికి ఆదివారం గుట్టపాళ్యం పంచాయితీ దిగువ కంభంవారిపల్లెకు చెందిన పెద్దలు కెఆర్.రామిరెడ్డి, సతీమణి శ్యామల, అల్లుడు ఎ.జయపాల్‌రెడ్డి, కుమార్తె కెఆర్.మౌనికలు అమ్మవారికి అభిషేకంతో విశేషపూజలు నిర్వహించారు. తనవంతుగా ఆలయానికి జయపాల్‌రెడ్డి, సతీమణి మౌనికలు రూ.35,116 లు ఆలయ ధర్మకర్త రెడ్డివారి అశోక్‌కుమార్‌రెడ్డికి అందజేశారు. ఈకార్యక్రమంలో గుట్టపాళ్యం సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు కంభం ద్వారకనాథ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## చక చకా బిల్లులు-శరవేగంగా పక్కాగృహాలు

**కురబలకోట, అక్టోబర్ 9 ప్రభాతవార్త :**



కురబలకోట మండలంలో జగనన్న లేవుట్లలో లబ్దిదారులు పక్కాగృహాల నిర్మాణాలను ముమ్మరంగా చేపట్టారు. మండలానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి 2249 గృహాలు మంజూరు చేశారు. ఇందులో కురబలకోటకు 243, పూసావారిపల్లెకు 104, బ్రాహ్మనొడ్డిపల్లెకు 92, కడపక్రాస్‌కు 115, శ్రీరాములవారిపల్లెకు 76, పిచ్చలవాండ్లపల్లెకు 23, మట్లివారిపల్లెకు 57, నందిరెడ్డిగారిపల్లెకు 93 మంజూరు కాగా సొంత స్థలాలున్న వారికి 1446ఇండ్లను మంజూరు చేశారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి హౌసింగ్ కార్పోరేషన్‌చే రూ.1.50లక్షలు, ఉపాధి హామీ పథకం కింద రూ.30వేలు, మంజూరు చేసింది. ఇందులో లబ్దిదారునికి నిర్మాణం కోసం 100మూటలు సిమెంటు, 200కిలోల కమ్మీ, ద్వారమందరాలు, కిటికీలు, దోరులు సరఫరా చేస్తోంది. లబ్దిదారులకు నిర్మాణాలను బట్టి బిల్లులను వారి ఖాతాల్లోకి జమ కావడంతో ఆసక్తిగా నిర్మాణాలను చేపట్టారు. తంబళ్ళపల్లె హౌసింగ్ డిఈ, కురబలకోట ఏఈ, ఎంపిపి దస్తగిరిసాబ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిడిఓ, తహశీల్దార్‌లు ఇండ్ల నిర్మాణాన్ని చురుకుగా జరిగేలా పర్యవేక్షిస్తున్నారు.

## పల్లెలకు తారురోడ్లు సొగసులు

**కురబలకోట, అక్టోబర్ 9 ప్రభాతవార్త :**



మారుమూల పల్లెలకు సైతం తారురోడ్లు ముమ్మరంగా వేస్తున్నారు. తంబళ్ళపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కురబలకోట మండలంలోని మొదటి విడతలో 18రోడ్లుకు రూ.19.06కోట్లు, రెండవ విడతలో 15రోడ్లుకు రూ.21.90కోట్లు మంజూరు చేశారని మండల జడ్పిటిసి బైసాని జ్యోతి తెలిపారు. ఈ నిధులతో పల్లెలకు తారురోడ్లు నిర్మాణాలు చేపట్టి రోడ్ల రూపురేఖలు మారిపోయాయి. మారుమూల పల్లెలకు తెట్టు, పులసుగుంతల, ఆరోగ్యపురం, లక్కినాయనిపల్లె, గుంతపల్లెవంక, పూసావారిపల్లె, అప్పనాయినిపల్లె, గాలేటివారిపల్లె, కొండతూర్పు సిద్దారెడ్డిగారిపల్లె, గుర్రాలవాండ్లపల్లె, అంగళ్ళు దళితవాడ, తుంగావారిపల్లె, అడివిపల్లె, కంటేవారిపల్లె, మద్దిరెడ్డిగారిపల్లె తదితర గ్రామాలకు తారురోడ్లు వేశారు. దీంతో రాకపోకలకు ఎంతో సౌకర్యంగా ఉండడంతో గ్రామీణ ప్రజలు హర్షం వ్యక్తపరుస్తున్నారు.

## కనుల పండువగా మిలాదున్నబీ ర్యాలీ

**జమ్మలమడుగు, అక్టోబరు 9, ప్రభాతవార్త:**



మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా జమ్మలమడుగు పట్టణంలోని జామియా మసీదులో ఘనంగా భక్తిశ్రద్ధలతో మిలాదున్నబీ పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ సాదిక్ పాషా ఖాద్రి ఆధ్వర్యంలో గురువులు, ముస్లిం సోదరులు, చిన్నారులతో కలిసి పట్టణంలోని పుర వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వమించారు. పీఠాధిపతి మహ్మద్ ప్రవక్త మహిమలు, ఆయన జీవిత కాలంలో ప్రజలకు సూచించిన మంచి మాటలు తదితర విషయాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గురువులు గౌస్ పాషా కాద్రి, మోసిన్ పాషా ఖాద్రి, నయీం పాసా ఖాద్రి, కాసీఫ్ పాషా ఖాద్రి, జామియా మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం సోదర సోదరీమనులు, భక్తులు, చిన్నారులు వేలాదిగా పాల్గొన్నారు.

## మదనపల్లెలో కాన్సీరామ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం

**వీసికే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్**

**మదనపల్లె, అక్టోబర్ 9 ప్రభాతవార్త :**



మదనపల్లెలో కాన్సీరామ్ జయంతి రోజున ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి సన్నాహాలు సిద్ధం చేస్తున్నట్లు వీసికే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ ఆదివారం అన్నారు. కాన్సీరామ్ 16వ వర్ధంతి కార్యక్రమాన్ని పురష్కరించుకొని వీసికే, భారతీయ అంబేద్కర్ సేన(బాస్) సంయుక్తంగా మదనపల్లె ప్రెస్‌క్లబ్‌లో కాన్సీరామ్ సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వీరు ఇరువురు సంయుక్తంగా కాన్సీరామ్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంస్మరణ సభలో పిటిఎం శివప్రసాద్ మాట్లాడుతూ 2023 మార్చి 15న కాన్సీరామ్ జయంతి నాటికి కాన్సీరామ్ విగ్రహాన్ని మదనపల్లెలో ఏర్పాటు చేస్తామనితెలిపారు. కాన్సీరామ్ 1934మార్చి 15న హరిసింగ్, బిషన్ సింగ్‌కౌర్ దంపతులకు కాన్సీరామ్ జన్మించారని, విద్యాభ్యాసం పూర్తి అయి రక్షణశాఖలో సైంటిస్టుగా పనిచేస్తూ అంబేద్కర్ రాసిన కుల నిర్మూళన బుక్ చదవి ఆయన ఆశయ సాధన కోసం పునరంకితం కావాలని నిశ్చయించుకొన్నారు. అదే విదంగా 1984లో బహుజన రాజ్యాధికారం కోసం బహుజన సమాజ్‌పార్టీ(బిఎస్‌పి)ని ప్రారంభించడం జరిగిందన్నారు. కాన్సీరామ్ ఎన్నో ఉన్నతమైన పదవులు అవకాశం వచ్చినా బహుజన సమాజం కోసమే జీవించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, రిటైర్డు డిప్యూటి జైలర్ బురుజు లక్ష్మీనారాయణ, సామాజిక కార్యకర్త డాక్టర్ గంగాధర్, బాస్ జిల్లా కన్వీనర్ ముత్యాలమోమహన్, దళిత ఉద్యోగులు చిట్టిబాబు, చిన్నప్ప, వీసికే నాయకులు నీరుగట్టు రమణ, రవిశంకర్, బురుజు రెడ్డిప్రసాద్, గిన్నెల మనోహర్‌రెడ్డి శికుమార్, రాజేష్, భార్గవ్, ఖాదర్‌బాషా, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చి మడమ తిప్పిన సిఎం జగన్

**వాల్మీకి జయంతిలో ముత్తరాశి హరిక్రిష్ణ**

**మదనపల్లె, అక్టోబర్ 9 ప్రభాతవార్త :**



ఎస్‌టి పునరుద్దరిస్తామని మాట ఇచ్చి మడమ తిప్పిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డిదని మదనపల్లెలో జరిగిన వాల్మీకి జయంతి కార్యక్రమంలో మహాసేన రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు ముత్తరాశి హరిక్రిష్ణ ఆదివారం అన్నారు. ఈ సందర్భంగా ముత్తరాశి హరిక్రిష్ణ మాట్లాడుతూ స్థానిక చిత్తూరు బస్టాండులోని వాల్మీకి మహర్షి విగ్రహానికి జయంతి సందర్భంగా పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. వాల్మీకి జయంతిన వాల్మీకి సోదరులు ప్రతి ఇంటిలో, గ్రామంలో ఊరేగింపులు, పూజా కార్యక్రమాలు, అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో మహర్షి గొప్పతనాన్ని చాటుతున్నారని తెలిపారు. తర తరాలుగా పార్టీ నాయకులు వాల్మీకి జాతిని ఓటు బ్యాంకుగా ఉపయోగించుకొంటున్నారే కాని బోయల చిరకాల డిమాండ్ బోయలకు ఎస్‌టి పునురుద్దరణకు మాత్రం పూనుకోవడం లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మొదటి అసెంబ్లీ సమావేశాల్లో వాల్మీకులను ఎస్‌టిలుగా చేస్తామని చెప్పి మూడన్నరేళ్ళు కావస్తున్నా నోరు మెదపలేకపోతున్నారన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో నాయకులు చిప్పిలి చెంద్రాయప్ప, మాజీ మార్కెట్‌యార్డు కమిటీ మెంబర్ బొర్రా లక్ష్మి, మణి, వెంకి, గని, శీన తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులు పరిష్కరించాలి

**డిఎస్‌పి రవిమనోహరాచారి**

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 9 ప్రభాతవార్త :**



స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించాలని మదనపల్లె డిఎస్‌పి రవిమనోహరాచారి ఆదేశించారు. ఆదివారం రూరల్ పోలీస్ స్టేషన్, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్లను డిఎస్‌పి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. డిఎస్‌పి మాట్లాడుతూ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇస్తూ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా రుణయాప్, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావాలని తెలిపారు. ఫిర్యాదులు ఇవ్వడానికి వచ్చేవారిని ఎక్కువసేపు ఉంచకుండా చూడాలన్నారు. రాత్రి సమయాల్లో పట్టణంలోని గస్తీలను పెంచాలని తెలిపారు. ముఖ్యకూడలిల్లో సిసి కెమారాలు ఏర్పాటు అయ్యేలా ప్రజలతో మాట్లాడి సమావేశాలు నిర్వహించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పితో పాటు రూరల్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐ చంద్రశేఖర్, వన్‌టౌన్ ఎస్ఐ హరహర ప్రసాద్‌లు ఉన్నారు.

## చీటింగ్ కేసులో నిందితుడు అరెస్టు

**కలికిరి, అక్టోబర్ 9 ప్రభాతవార్త :**



మండలంలోని గుట్టపాళ్యం పంచాయితీ దిగువ కంభంవారి పల్లెకు చెందిన కంభం మాధవి, ఆమె కుమారుడు రూపేష్‌రెడ్డిలకు మోసం చేసిన కేసులో నిందితుడు శ్రీకాంత్‌నాయుడును అరెస్టు చేసి ఆదివారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ లోకేష్‌రెడ్డి తెలిపారు. మదనపల్లెకు చెందిన శ్రీకాంత్‌నాయుడు కలికిరికి చెందిన మాధవి ఆయన కుమారుడు రూపేష్ వద్ద టిప్పర్ కొనుగోలు చేస్తానని రూ.8లక్షలు బేరం చేసి 2021లో రూ.2లక్షలు అడ్వాన్స్‌గా చెల్లించి మిగతా నగదు మదనపల్లెలోని ప్రైవేటు ఫైనాన్స్‌లో మిగతా నగదు చెల్లిస్తానని నమ్మబలికాడు. కానీ నగదు చెల్లించకుండా టిప్పర్ ఇవ్వకుండా తిరుగుతూ మోసం చేశాడు. దీంతో బాధితులు మాదవి, కుమారుడు రూపేష్‌రెడ్డిలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ లోకేష్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తూ నిందితుడు శ్రీకాంత్‌నాయుడును అరెస్టు చూసి టిప్పర్‌ను సీజ్ చేయడం జరిగింది. ఆదివారం వాల్మీకిపురం సిఐ సురేష్ పర్యవేక్షణలో నిందుతున్ని రిమాండ్‌కు తరలించారు. ఈ అరెస్టులో ఏఎస్ఐ మధుసూదనాచారి, హెడ్‌కానిస్టేబుల్స్ రాజేంద్రప్రసాద్, గిరిధర్‌లు పాల్గొనినట్లు ఎస్ఐ తెలిపారు.

## నూతన కలుపుతీత పరికరానికి పేటెంట్ హక్కు

**మదనపల్లె, అక్టోబర్ 9 ప్రభాతవార్త :**



నూతన కలుపుతీత పరికరానికి పేటెంట్ హక్కు లభించిందని మిట్స్‌కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. మిట్స్ కళాశాలకు చెందిన మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ లక్ష్మణరావు ఈ పరికరాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముప్పా లక్ష్మణరావు మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాల్లో కలుపు నివారణకు వేలాదిరుపాయలు ఖర్చు చేస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ పరికరాన్ని తయారు చేసినట్లు తెలిపారు. తక్కువ శ్రమ, అధికశాతం పొలాల్లో కలుపు తీయవచ్చునన్నారు. ఈ పరికరం మట్టి గుళ్ళపరచడానికి కూడా వాడవచ్చునన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్దతుల్లో మెట్టపంటలలో కలుపు నివారణకు దోహదపడుతుందన్నారు. లక్ష్మణరావును కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, డైరెక్టర్ కీర్తి నాదేళ్ళ, ప్రిన్సిపాల్ అభినందించారు.

## 13న పాల్‌టెక్నికల్ డిప్లొమా స్పాట్ అడ్మిషన్లు

**మదనపల్లె, అక్టోబర్ 9 ప్రభాతవార్త :**

మదనపల్లె పట్టణం నిమ్మనపల్లె రోడ్డులోని జీఎంఆర్ పాల్‌టెక్నికల్ కళాశాలలో ఈనెల 13న మిగిలిపోయిన డిప్లొమా సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆంజినేయులు తెలిపారు. పదవ తరగతి పాసై కళాశాలలో ఇంతవరకు చేరని విద్యార్థులు అర్హులన్నారు. 10నుంచి 12వ తేది వరకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. 13న కౌన్సిలింగ్‌తో సీట్లు భర్తీ చేస్తామన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 9, ప్రభాతవార్త:**



మండలంలోని జడ్పీ హైస్కూలు ఆవరణలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు వై.విజయభాస్కర్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి, రామాయణాన్ని రచించి, అందులో కుటుంబ విలువలను, భార్యాభర్తల అనుబంధాలను అన్నదమ్ముల ఆప్యాయతలను, గురు శిష్యుల అనుబంధాన్ని, విలువలతో కూడిన రాజ్యపాలనను ఏ విధంగా నడిపించాలి అనే విషయాలను క్లుప్తంగా వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో కొర్లకుంట కృష్ణ, మద్దుల రామచంద్రయ్య, సర్పంచ్ కేశవయ్య, ఉపసర్పంచ్ నరేష్, రామాంజనేయులు, రమణయ్య, నారాయణ, శ్రీనివాసులు, చంద్రయ్య, శ్రీనివాసులు, ఆర్ఎంపీ డాక్టర్ వెంకట కృష్ణయ్య, నారాయణ, శ్రీరాములు, నాగేంద్ర, సురేష్ బాబు, రామయ్య పాల్గొన్నారు.

# దైవ ప్రేరణతోనే మానవతా సేవా సంస్థ ఆవిర్భావం

**– వ్యవస్థాపకులు ఎన్.రామచంద్రారెడ్డి**

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 9, ప్రభాతవార్త:**



దైవ ప్రేరణతోనే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పడిందని మానవతా సంస్థ వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి జిల్లా మానవతా అధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్, ఛైర్మన్ ఎ.బాలసుబ్రహ్మణ్యంలు పేర్కొన్నారు. ఆదివారం నలంద పాఠశాలలో కార్యవర్గ సభ్యులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు ఎన్.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఏపీలో 2004లో జంగారెడ్డిగూడెంలో 108 ప్రభుత్వ సేవలు రాక పూర్వమే వందల మంది ప్రాణాలు కాపాడడానికి దైవ ప్రేరణతోనే మానవతా సేవా సంస్థను 108 మంది సభ్యులతో ఏర్పాటు చేశామని ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా 11 జిల్లాల్లో 100 మండలాల్లో 50వేల మంది మానవతా సభ్యులతో కుల మతాలకు అతీతంగా ప్రజలకు ఉచిత బాడీఫ్రీజర్లు, ఉచిత శాంతి రథాలు, అంబులెన్సులు, రక్తదాన కార్యక్రమాలు, విద్యార్థులకు ఆర్థిక సహాయం, నైతిక విలువలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, ప్రతిభ గల విద్యార్థులను గుర్తించి వారికి వారి తల్లిదండ్రులకు సన్మానించి ఒక్కొక్కరికి రూ.25వేలు అందిస్తున్నామని తెలిపారు. లక్కిరెడ్డిపల్లెలో ఈ సంవత్సరం ఇప్పటి వరకు 325 మందిని చేర్పించారు. 500 మంది సభ్యులను చేర్పించడానికి అందరూ కృషి చేయాలన్నారు. సభ్యత్వం పెంచుకుంటే సేవా సంస్థ అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లా అధ్యక్షుడు వై.ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లాలో ఉన్న అన్ని స్కూళ్లలో విద్యార్థులకు, యువకులకు అవగాహన కల్పించి అందరికీ బ్లడ్ గ్రూపింగ్ చేస్తామన్నారు. ఛైర్మన్ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎన్.రామచంద్రారెడ్డి ఆదేశాలను పాటిస్తూ అందరికీ సేవలు అందిస్తామన్నారు. మా మండలమే కాకుండా పక్క మండలాల్లో కూడా మానవతా సేవలు చేస్తామన్నారు. ప్రతి సభ్యుడు స్వచ్ఛందంగా మానవతలో సభ్యత్వం కడుతున్నారని తెలిపారు. ప్రతి నెల సమావేశంలో ప్రముఖులను ఆహ్వానిస్తున్నామన్నారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు అండగా ఉంటూ సహాయ సహకారాన్ని అందించామన్నారు. ఈ కార్యక్రమంలో రమణారావు, మనోహర్‌రెడ్డి, విశ్వనాథ, శ్రీరాములు, శివ, సుబ్బారెడ్డి, నాయుడు, రవిశంకర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# 1993 బ్యాచ్‌కు చెందిన ఆర్పీఎఫ్ ఆత్మీయ సమ్మేళనం

**పెండ్లిమర్రి, అక్టోబరు 9, ప్రభాతవార్త:**



నగరంలోని జయరాజ్ గార్డెన్‌లో ఆదివారం 1993వ బ్యాచ్‌కు చెందిన ఆర్పీఎఫ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని పంగా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ మొట్ట మొదటి సారిగా ఆత్మీయ సమ్మేళనాన్ని హైదరాబాదులో నిర్వహించడం జరిగిందని మళ్లీ 30 సంవత్సరాల తరువాత ఆదివారం కడప జయరాజ్ గార్డెన్‌లో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో సుబ్బారెడ్డి, శ్యాంసుదర్‌గౌడ్(హైదరాబాదు), వీరమల్లు (వరంగల్), వల్లూరప్ప (అనంతపురం) తదితరులు పాల్గొని ఆత్మయంగా ఆటల పాటలు, నృత్యాల కేరింతల నడుము ఆత్మయ సమ్మేళనం నిర్వహించారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**వేంపల్లె, అక్టోబరు 09, ప్రభాతవార్త :**



వేంపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 విద్యా సంవత్సరం చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం సమావేశమయ్యారు. అప్పటి విద్యార్థులందరు ఒక చోట కలిసి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయినులు మంగమ్మ, మీనాక్షి, సరస్వతి, సరోజ, శకుంతల, పుల్లారెడ్డి, వెంకటరెడ్డిలను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఎంతో మంది తమ ప్రతిభతో ఇంజినీర్లు, డాక్టర్లు, లాయర్లు, ఉపాధ్యాయులు, సంఘ సేవకులుగా స్థిరపడ్డారని, వారి అనుభవాలను పంచుకున్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రమణయ్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపరిశుభ్రంగా వున్న చెత్తను తొలగించాలి

**తహసిల్దార్ శ్రీనివాసులరెడ్డి**

**ఒంటిమిట్టఅక్టోబర్ 9 ప్రభాతవార్త:**



మండలంలోని గొల్లపల్లి, దవంతరంపల్లి గ్రామాలలోని పాఠశాల, పరిసర ప్రాంతాల్లో వున్న చెత్తను తొలగించాలని తహసిల్దార్ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మండలంలోని గొల్లపల్లి,దవంతరంపల్లి గ్రామాల్లో పర్యంటించారు.పాఠశాల పరిసర ప్రాంతాల్లో ఆపరిశుభ్రంగాపెట్టుకున్న యజమానులకు వెంటనే తొలగించాలని తెలిపారు. ఆపరిశుభ్రంగా వుండడంవలన జ్వరాలు వచ్చే ఆవకాశం వు ందన్నారు.మంచినీటి బోరింగ్ ప్రాంతంలోకూడా ఆపరిశుభ్రంగావుంచరాదనిగృహ యజమానులకు తెలియజేశారు.గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ లక్ష్మీనారాయణరెడ్డి ఈసమస్యను ఆదికారులు దృష్టి కి తీసుకోచ్చారు.దీంతో ఆదివారం తహసిల్దార్ ఆ గ్రామాల్లో పర్యటించిగృహ యజమానులకు తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదికారులు, ప్రజలు పాల్గోన్నారు.

# పోరుమామిళ్ళలో ఘనంగా మిలాద్ ఉన్ నబి

**పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 9ప్రభాతవార్త:**



పోరుమామిళ్ళ పట్టణంలోని మహబూబ్ నగర్ కమిటి వారు మిలాద్ ఉన్ నబి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహబూబ్ నగర్‌లోని మహబూబ్ సుభాహాని దర్గా నుండి గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మహమూద్ ప్రక్త ప్రవచనాలను గీతాల రూపంలో పటిస్తూ ప్రవచనాలను గీతాల రూపంలో పటిస్తూ ఊరేగింపు కొనసాగించారు. ఈ ఊరేగింపులో దాదాపు 500ల మంది ముస్లిం యువకులు పాల్గొన్నారు. అనంతరం మహబూబ్ సుబహాని దర్గా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం హజరత్ మౌలానా అక్రిబ్ హుస్సేన్ ముంబైవారు మహమ్మద్ ప్రవక్త జీవిత సారాంశం గురించి గొప్ప ప్రసంగం ద్వారా వివరించారు.

# దివ్యాంగులు త్రీవీలర్ స్కూటీలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోండి

**ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 9, ప్రభాతవార్త:**



మున్సిపల్ అనిబిసెంట్ హైస్కూల్ ఆవరణలో దివ్యాంగులతో సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలోని శారీరక, తీవ్ర వైకల్యం గల దివ్యాంగులకు ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏపీ ప్రభుత్వం రూ.1.25లక్షల విలువ చేసే త్రీవీలర్ చక్రాల స్కూటర్లు ఎవరైతే నడవలేని స్థితిలో ఉండి దిగువ అర్హతలు గల వారు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, చలపతిరావులు పేర్కొన్నారు. దరఖాస్తులను ఏపీడీఏఎస్‌సీ ఏసీ.కాం నందు సమర్పించాలన్నారు. దరఖాస్తు దారులు సదరు సర్టిఫికెట్‌లో 70 శాతం పైగా వైకల్యం ఉండాలి. 10వ తరగతి పాసై ఉండాలి. వయసు 18 నుంచి 45 సంవత్సరాల లోపు ఉండాల్నారు. ఎల్ఎల్ఆర్ వాహన లైసెన్సు కలిగి ఉండాలి. లేకపోయినా దరఖాస్తు చేయవచ్చు. ప్రొఫెసనల్ కోర్సులు చదువుతున్నట్లు స్టడీ సర్టిఫికెట్‌లో ఉండాలి. లేదా స్టడీ లేని వారికి ఏదైనా వ్యాపారం చేస్తున్నట్లు లేదా ప్రైవేటు, వ్యాపారం, ఉపాధి పొందినట్లు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ సర్టిఫికెట్ మున్సిపాలిటీ వారికి మున్సిపల్ కమిషనర్, గ్రామీణ ప్రాంతాల వారికి ఎంపీడీవో ఇచ్చిన సర్టిఫికెట్ ఉండాలన్నారు. సంవత్సరానికి రూ.3లక్షలు లోపు ఆదాయం కలిగిన అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్స్,చ ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్న చిరుద్యోగులు తమ డిపార్ట్‌మెంట్ నుంచి డ్రైవింగ్ లైసెన్సు, ఎల్ఎల్ఆర్ లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తరువాత ఇంటర్వ్యూలో దానిని సమర్పించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు సమయంలో 10వ తరగతి మార్కుల జాబితా, సదరన్ సర్టిఫికెట్, కుల ధ్రువీరణ పత్రం, రూ.3లక్షలలోపు ఆదాయం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు తదితర ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకొని స్కాన్ చేసి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

# ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలా కరుణించి కాపాడవమ్మా

**– ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి**

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 9, ప్రభాతవార్త:**



ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా కరుణించి కాపాడవమ్మా అంటూ గంగమ్మ దేవత ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, మంచి వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు తులతూగాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి శ్రీశ్రీ అనంతపురం గంగమ్మ దేవతకు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ నరసింహారెడ్డి ప్రత్యేక అధికారి రవీందర్ రాజులు అమ్మవారి దర్శనాన్ని కల్పించి కుంకుమార్చన పూజలు నిర్వహింపజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు ప్రభుత్వ విప్, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి చొరవతో గంగమ్మ దేవత ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. ఆదివారం కావడంతో వవేలాది మంది భక్తులు గంగమ్మ దేవతను క్యూలైన్ల ద్వారా దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ పూజారులు చెల్లు వంశీయులు భక్తులకు ఆలయ విశిష్టతను వివరిస్తూ తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఏపీవో సురేంద్రనాథ్‌రెడ్డి, ఎస్సై వినోద్‌కుమార్, మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీ నారాయణ, రాయచోటి వీరభద్ర స్వామి ఆలయ ఈవో వెంకటరమణారెడ్డి, వైసీపీ నాయకులు కదిరి నాగేంద్రబాబు, రెడ్డయ్య, గణపతి, రామచంద్రయ్య, ఆలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 11న ఎన్టీఆర్ పేరు మార్పుపై రిలే నిరాహార దీక్ష

**సంబేపల్లి, అక్టోబర్ 9ప్రభాతవార్త:**



సంబేపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్పుపై రిలే నిరాహార దీక్ష చేస్తామని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పి. చిన్న రెడ్డెయ్య యాదవ్ తెలిపారు. సంబేపల్లిలో ఆదివారం విలేకరుల సమావేశంలో చిన్నరెడ్డి యాదవ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ పేరు కొనసాగించాలన్నారు. ఈ నిరాహార దీక్షకు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.సమావేశంలో రాజంపేట పార్లమెంట్ నిర్వాహక కార్యదర్శి కునాసి సుబ్బరాజు యాదవ్, దేవపట్ల భాస్కర్‌రెడ్డి, తెలుగుయువత అధ్యక్షులు హరి యాదవ్‌లు పాల్గొన్నారు.

# రైల్వేకోడూరు ఎస్ఐ-1గా మోహన్‌కుమార్‌గౌడ్

**రైల్వేకోడూరు రూరల్ అక్టోబరు 9 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు ఎస్ఐ-1గా జె.మోహన్‌కుమార్ గౌడ్ ఆదివారం బాధ్యతను చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న వివి నరసింహం అన్నమయ్య జిల్లాకు బదిలీ కావడంతో కడప జిల్లాలోని రిమ్స్ నందు పనిచేస్తున్న మోహన్‌కుమార్‌గౌడ్ ఆదివారం బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా అసాంఘిక కార్యక్రమాలు, స్మగ్లింగ్ వాటిపై కఠినంగా వ్యవహరిస్తామని పూర్తిస్థాయిలో జిల్లా ఎస్‌పి, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నడుచుకొంటామని మోహన్‌కుమార్‌గౌడ్ అన్నారు.

# వాల్మీకి జయంతి సందర్భంగా లయన్స్‌క్లబ్ అన్నదానం

**రాజంపేట అర్బన్, అక్టోబరు 9 ప్రభాతవార్త**



వాల్మీకి జయంతి సందర్భంగా స్థానిక పాతబస్టాండు 4 రోడ్ల కూడలిలో లయన్స్‌క్లబ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించింది. లయన్స్‌క్లబ్ జిల్లా ఛైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు సహకారంతో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వై.సుబ్రమణ్యంరాజు, కార్యదర్శి దండే రవిప్రకాస్, రీజనల్ ఛైర్మన్ షక్ అబ్దుల్లా, ఎం.రామకృష్ణమనాయుడు, టి.లక్ష్మీనారాయణ, పి.నాగేశ్వరరావు, పి.చంద్ర, పట్టుపోగుల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గ్రాడ్యుయేట్ ఓటు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**పులివెందుల, అక్టోబరు 09, ప్రభాతవార్త :**



త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా పాత ఎమ్మెల్యే కార్యాలయం నందు ఉచిత ఓటు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. నవంబరు 7వ తేదీ వరకు ఓటు నమోదు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్, ఓటరు కార్డు, పాస్‌పోర్టు సైజు ఫోటోతో పాత ఎమ్మెల్యే కార్యాలయంలో సంప్రదిస్తే ఓటు నమోదు చేస్తారని ఆయన తెలిపారు. పైన తెలిపిన డాక్యుమెంట్లను 9705550910 నంబరుకు వాట్సాప్ ద్వారా పంపించినా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేస్తారన్నారు. ఈ విషయాన్ని కౌన్సిలర్లందరు పట్టభద్రులకు అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు.

# రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా నరసింహకుమార్

**రాయచోటి, అక్టోబర్ 9ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లా రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా పుల్లంపేట తహశీల్దార్ నరసింహకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. రాయచోటి ఎన్జీవో హోంలో ఆదివారం ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా నందలూరు డిప్యూటి తహశీల్దార్ మోహన్‌కృష్ణ కార్యదర్శిగా రాజంపేట డిప్యూటి తహశీల్దార్ శివరామ సుబ్బయ్య జాయింట్ కార్యదర్శిగా రాజంపేట సీనియర్ అసిస్టెంట్ కిరణ్ ఈసి మెంబర్లుగా సీనియర్ అసిస్టెంట్ సునీల్‌కుమార్ ఎన్నికైనట్లు చంద్రశేఖర్ తెలిపారు.

# మహమ్మద్ ప్రవక్త జీవితం మానవజాతికి ఆదర్శం

**– మిలాదున్ నబీ శుభాకాంక్షలు తెలిపిన సుగవాసి ప్రసాద్‌బాబు**

**రాయచోటి, అక్టోబర్ 9ప్రభాతవార్త:**



మహమ్మద్ ప్రవక్త జీవితం మానవ జాతికి ఆదర్శమని మాజీ టిటిడి పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. త్యాగనిరతికి ప్రతిబింబంగా మహమ్మద్ ప్రవక్త జీవితం నిలుస్తుందన్నారు. సోదరభావం, ఇతరుల పట్ల ప్రేమ ప్రవక్త చూపిన మార్గాలని ఆ మార్గాలలో ప్రజలందరూ నడవాలన్నారు. మిలాదున్ నబీ పండుగ ప్రజల్లో సోదరభావం, సహనం, కరుణ, ఐక్యతలను మరింత పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు సుగవాసి ప్రసాద్‌బాబు శుభాకాంక్షలు తెలిపారు.

# వైకాపా రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా సుకుమార్‌రెడ్డి

**రామాపురం, అక్టోబర్ 9ప్రభాతవార్త:**



వైకాపా రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా రామాపురానికి చెందిన అయోధ్యపురం ధర్మారెడ్డి రిటైర్డ్ (విఆర్వో) కుమారుడు అయోధ్యపురం సుకుమార్‌రెడ్డిని నియమిస్తూ పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. సుకుమార్ రెడ్డి వైకాపాలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తున్నారు. పార్టీకి అందించిన సేవలను గుర్తించి పదవిని కట్టబెట్టారన్నారు. తనకు ఈ పదవి మరింత బాధ్యతను పెంచిందని తనకు పదవి దక్కడానికి కృషి చేసిన నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ఈద్ మిలాద్

**బద్వేలు రూరల్, అక్టోబరు 09 ప్రభాతవార్త :**



పట్టణంలోని 13వ వార్డు మహబూబ్ నగర్ వీధిలో వెలసిన హాజరత్ శ్రీశ్రీశ్రీ మహబూబ్ సుబహాని వారి దర్గా వద్ద మహా ప్రవక్త, ప్రపంచ శాంతి దూత, కరుణామయ మూర్తి మహమ్మద్ సొల్లల్లాహు అలైహు వసల్లం వారి జన్మదిన సందర్భంగా ఫాతెహా,గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మహమ్మద్ హస్సాన్, గవర్నమెంటు ఖాజా షఫి అహమ్మద్, టీడీపీ 12వ వార్డు ఇన్‌ఛార్జ్ రంగయ్య, దర్గా కమిటీ కార్యవర్గం మస్తాన్ వల్లి, దాదాపీర్, హుస్సేన్ పీరా, అజమతుల్లా, ఖాజావల్లి, నాయబ్ పాల్గొని మహమ్మద్ ప్రవక్త గురించి, వారి శాంతియుత జీవితం గురించి ఎన్నో గొప్ప విషయాలు భక్తులకు వివరించారు.కార్యక్రమంలో స్థానిక పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# వాహనదారులు నిబంధనలు పాటించకపోతే చర్యలు

**– అర్బన్ ఎస్ఐ శ్రీకాంత్**

**బద్వేలు అర్బన్, అక్టోబరు 09 ప్రభాతవార్త :**



వాహనదారులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని అర్బన్ ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. ఆదివారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. అనంతరం ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటిస్తూ వాహనాలకు సంబంధించిన పత్రాలను ఎప్పటికప్పుడు సరిచేసుకోవాలని, సకాలంలో డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు ఇన్సూరెన్స్, పొల్యూషన్ తదితర పత్రాలను రెన్యువల్ చేసుకొని వెంట ఉంచుకోవాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. మొబైల్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన అనేక ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. అతి వేగం ప్రమాదకరం అని, నిబంధనలు పాటిస్తూ ఏకాగ్రతతో వాహనాలు నడపడం ద్వారా సురక్షితంగా గమ్య స్థానం చేరవచ్చన్నారు. అజాగ్రత్తగా వాహనాలు నడుపుతూ ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, అదే విధంగా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తపడాలన్నారు. అనంతరం వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ ఆటోలు, ద్విచక్ర వాహనాలు నిలపరాదని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పాలేటమ్మకు బోనాలు

**చిన్నమండెం, అక్టోబర్ 9ప్రభాతవార్త:**



మండలంలోని కేశాపురం గ్రామం దేవలంపేటలో మాండవ్యనది వద్దున వెలసిన పాలేటమ్మ దేవతకు ఆదివారం రెడ్డివారిపల్లికు చెందిన కురవ కులస్తులు సామూహికంగా భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా కురవ సంఘం పెద్దలు, పిల్లలు అందరూ బోనాలు తీసుకుని పిల్లన గ్రోవిలు, మంగళ వాయిద్యాలు, డోలు, డప్పులు వాయిస్తూ బాణసంచాలు పేలుస్తూ మెరవణిగా వెళ్లి పాలేటమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కుబడి తీర్చుకున్నారు. పొట్టేళ్లను బలిచ్చారు. బోనాల పండుగను బంధుమిత్రులతో కలసి ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల రెడ్డిశేఖర్, లెక్చరర్ చెన్నకేశవులు, కోటే రమణయ్య, బ్యాంకు రెడ్డెయ్య, కాంబిళ్ళ జయరాము, కాంబిళ్ళ శ్రీనివాసులు, అంకన్నగారి వెంకటస్వామి, కామల చంద్రశేఖర్, కొల్లే శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర కారణజన్ముడు ఆది రుషి వాల్మీకి మహర్షి

**– టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి**

**జమ్మలమడుగు, అక్టోబరు 9, ప్రభాతవార్త:**

ఆది రుషి చరిత్ర కారణ జన్ముడు రామాయణాన్ని అలవోకగా రచించి భారత దేశ ప్రతిష్టతను ప్రపంచ నలుదిక్కులా వ్యాప్తి చేసిన ఆది కవి మహర్షి వాల్మీకి అని జమ్మలమడుగు టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వాల్మీకి జయంతి సందర్భంగా ముద్దనూరు రోడ్డులోని వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో జమ్మలమడుగు తెదేపా మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, రాయల్ కిరణ్, వాలల్మీకి సేవా సంఘం అధ్యక్షులు కంబయ్య, సెక్రటరీ వెంకటేష్, తలారి మహేష్, బ్రహ్మయ్య, ఫిలిప్, జయచంద్ర, చెన్నయ్య, నాగరాజు, మద్దిలేటి, శ్రీనివాసులు, మల్లేష్ నాయక్, బాబు, బాలకృష్ణ, బాలుడు, అనంత నాయుడు, వెంకట సుబ్బారెడ్డి, ఓబులేసు, తలారి రంగనాథ్, కంబగిరి రమణ, గురుప్రసాద్, గురువయ్య, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డు ఛైర్మెన్‌గా లక్ష్మీదేవి

**బద్వేలు అర్బన్, అక్టోబరు 09 ప్రభాతవార్త :**



బద్వేలు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ మార్కెట్ శాఖ కార్యదర్శి నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే డా॥ సుధ, మార్కెట్ యార్డు ఛైర్మెన్‌గా పుత్తా లక్ష్మీదేవి, వైస్ ఛైర్మెన్‌గా నాగం వెంకటసుబ్బారెడ్డి, కమిటీ మెంబర్లుగా పబ్బుతి చంద్రశేఖర్, షేక్ అల్లా బకాష్, వెంకటసుబ్బారెడ్డి, గంగిరెడ్డి రామచంద్రారెడ్డి, సగిలి మల్లారెడ్డి, కర్మాటి లక్ష్మీరెడ్డిగారి వెంకటరెడ్డి, మణికల జయమ్మ, నల్లగుంట్ల వెంకటసుబ్బమ్మ, ఓబులాపురం నిర్మల, లక్కినేని అలయాన్సమ్మ, దండు షబనా ప్రవీన్, జట్టిబోయిన చిన్న సింగరయ్య, డి.లక్ష్మీదేవితో పాటు పలువురిని నియమించడం జరిగింది. గతంలో ఉన్న కమిటీ గడువు ముగియడంతో నూతన పాలక మండలి ఏర్పాటు చేయాలని గత నెల 19 మంది పేర్లతో కూడిన ప్యానల్‌ను ఎమ్మెల్యే డా॥ సుధ, వ్యవసాయ మార్కెట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి సిఫారసు చేసిన నేపథ్యంలో నూతన పాలక మండలిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మార్కెట్ కమిటీ శాఖ సెక్రటరి నాగిరెడ్డి తెలియజేశారు. నూతన పాలక మండలి సభ్యులు త్వరలోనే ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సమాచారం. నూతన కమిటీగా ఎన్నికైన ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్, డైరెక్టర్లకు ముందుగా పలువురు నాయకులు, ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# చంద్రబాబు సిఎం కావడమే అందరి లక్ష్యం కావాలి

**టిడిపి సీనియర్ నేత జగన్‌మోహన్‌రాజు**

**రాజంపేట అర్బన్, అక్టోబరు 9 ప్రభాతవార్త**



వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావాలనే ధ్యేయంగా పనిచేయాలన్నదే తమ అభిమతమని అందరూ సమిష్టిగా పనిచేస్తే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తారని ఆపార్టీ రాజంపేట నియోజకవర్గ సీనియర్ నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. ఆదివారం కూచివారిపల్లెలో ఆయన పర్యటించారు. పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామం ముఖద్వారం వద్ద ఎన్‌టిఆర్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక రామాలయంలో పార్టీ నాయకులతో కలిసి పూజలు నిర్వహించారు. ఇటీవలే ప్రమాదవశాత్తు గాయపడిన తెలుగు యువత నేత దగ్గుపాటి వెంకటేశ్వర్లును పరామర్శించారు. అలాగే అనారోగ్యంతో ఉన్న సింగన వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించారు. వెంకటేశ్వర్లు కుమార్తె చదువు బాధ్యతలను తాను చూసుకొంటానని జగన్‌మోహన్‌రాజు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కూచివారిపల్లె టిడిపి నేతలు దగ్గుపాటి బ్రహ్మయ్యనాయుడు, టెక్స్‌మో మల్లికార్జునాయుడు, అమ్మినేని వెంకటయ్య, రామనరసింహులు, అజయ్, డిఎల్ ప్రసాద్, దగ్గుపాటి రవి, సుబ్రమణ్యం, వెంకటేష్, కోదండ, జగదీష్‌లతో పాటు రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సంస్థ మాజీ డైరెక్టర్ కె.వెంకటనరసయ్య, మాజీ మార్కెట్‌కమిటి అధ్యక్షుడు సురేష్‌రాజు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటరి అధ్యక్షులు పోలి శివకుమార్ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అక్క దేవతలకు విశేష పూజలు

**బద్వేలు రూరల్, అక్టోబరు 09 ప్రభాతవార్త :**



పుట్టాయపల్లె పంచాయతీ సమీపంలో గల అక్క దేవతల గుడిని నూతనంగా ఆలయ అర్చకులు కమలకూరు సాలయ్య చేతుల మీదుగా 2 సంవత్సరాల క్రితం నిర్మించి, నేడు ఎక్కడెక్కడి నుండో భక్తులు తరలివచ్చి అక్క దేవతలకు వైభవోపేతంగా పూజలు నిర్వహించి, బండెన్న స్వామి, అక్క దేవతలకు మొక్కులను తీర్చుకుంటున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు. అక్క దేవతలకు భక్తి నీరాజనంతో భక్తులు విశేషంగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ సోమవారం, శుక్రవారం అధిక సంఖ్యలో భక్తులు తమ మొక్కులను తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఇక్కడ ఈశ్వరుని పూజతో పాటు అక్కదేవతల పూజలు కూడా ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా స్థానిక ఆలయ అర్చకులు కమలకూరు సాలయ్య మాట్లాడుతూ అక్క దేవతల గుడికి కరోనా సమయం తరువాత ఒక సంవత్సరం నుండి గుడి ప్రారంభం జరిగిందని, ఇక్కడికి దేవున్ని నమ్ముకొని అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారని, గోవా, గుల్బర్గా, మైసూరు, కాకేయి, కందాపురం, చిన్న గోపవరం, పెద్ద గోపవరం, బొద్దేవర్ల, కాకేయి, నెల్లూరు, కలువాయి, ప్రకాశం జిల్లా తదితర ప్రాంతాల నుండి అమ్మవారిని దర్శించుకునేందుకు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించుకొని స్వామివారి ఆశీస్సులు పొందుతారన్నారు. ఇక్కడ ఆంజనేయ స్వామి, సుబ్రమణ్యం స్వామి, నాగ దేవతలు, నందీశ్వరుడు, బండన్న, అక్క దేవతలతో పాటు పొలతల మల్లేశ్వర స్వామి కూడా వెలసి ఉన్నట్లు పేర్కొన్నారు. అమ్మవారు చిన్నవీర మల్లమ్మ, పెద్దవీర మల్లమ్మ, సూర్య నాగమ్మ, చంద్ర నాగమ్మ, దేవకన్య, అగ్నికన్య, నాగమునెమ్మ, బండయ్య, పొలతల మల్లేశ్వరుడు, నందీశ్వరుడు ఇక్కడ వెలసి ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న స్వామి గురవయ్యతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# గురువులకు ఘన స్వాగతం

**పుల్లంపేట, అక్టోబరు 9 ప్రభాతవార్త**

పుల్లంపేట ఎస్‌బివిడిసభ ఉన్నత పాఠశాలలో 1988-93 సంవత్సరానికి సంబంధించిన పూర్వపు విద్యార్థులు నిర్వహించిన సమావేశంలో తమ గురువులకు ఘనంగా స్వాగతం పలికారు. 1988న 6వ తరగతిలో ప్రవేశించి 93 సంవత్సరంలో పదో తరగతి పరీక్షలను రాసి పాఠశాల నుంచి బయటకు వచ్చిన ఈ పూర్వపు విద్యార్థులు సమావేశాన్ని ఆదివారం తమ స్నేహితులతో, గురువులతో కలిసి అత్యంత వైభవంగా, ఘనంగా సమావేశాన్ని నిర్వహించుకొని ఒకరినొకరు పరిచయ కార్యక్రమాలను కొనసాగించారు. ఈ సందర్భంగా తమ గురువులను సమావేశంలో పాల్గొన్న 116 మంది పూర్వపు విద్యార్థిని విద్యార్థులందరూ కలిసి పూలమాలలతో ముంచెత్తి వెండి వస్తువులను బహుకరించారు. అనంతరం 2022 సంవత్సరం 10వ తరగతిలో పాఠశాల మొదటి, రెండవ, మూడో శ్రేణిలో పాసైన ముగ్గురు విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను కరస్పాండెంట్ నూకల శ్రీరాములు అందజేశారు. ఈ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం ఇదేవిధంగా మొదటి 3 శ్రేణుల్లో పాసైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేస్తామని పూర్వపు విద్యార్థుల సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు తమ శిష్యుల గురించి వారి స్థితిగతుల గురించి వాకబు చేసి సమావేశంలో ప్రసంగించారు. పూర్వపు విద్యార్థులందరూ ఒకచోట చేరి వారి కుటుంబ విషయాలను తెలుసుకొని వారి స్థితిగతులను ఒకరినొకరు తెలుసుకొంటూ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో పూర్వపు విద్యార్థుల కలయికను కొనసాగించారు. ఈ సందర్భంగా అప్పటి విద్యార్థి కొత్తపేటకు చెందిన కమలాపురం నరసింహులు అనేవ్యక్తి పూర్వపు విద్యార్థుల సంఘానికి 50 వేల రూపాయలు విరాళాన్ని ఇచ్చినట్లు పూర్వపు విద్యార్థులు తెలియజేశారు. సమావేశంలో పాల్గొన్న 116 మంది పూర్వపు విద్యార్థిని విద్యార్థులందరూ వారి వారికి తోచిన విధంగా ఈ సంఘానికి విరాళాలు ప్రకటించి అందజేయడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పలువురు విద్యార్థిని విద్యార్థులు వారి పూర్వ జ్ఞాపకాలను నెమరవేసుకొంటూ వారి కుటుంబ సభ్యులను వెంట వచ్చిన పిల్లలతో పరిచయాలు చేసుకొంటూ సమావేశాన్ని ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించుకొన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం వీణులవిందుగొలిపేవిధంగా భోజన కార్యక్రమాలను కొనసాగించారు. పూర్వపు విద్యార్థుల ఉపాధ్యాయులైన సామా సుబ్బరాయుడు, మలవతు సుబ్బరాయుడు, మురళి, బాలసుబ్బయ్య, వెంకటరమణ, అవ్వారపు శ్రీనివాసులు, డ్రిల్ మాస్టర్ మలవతు వెంకటరమణ, భాగ్యలక్ష్మమ్మ, పాఠశాల వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చలం, ఇంకా విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య, ఇంకా పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.